యూరప్‌లోనే ఎత్తైన పర్వతాన్ని

## అధిరోహించిన భారత మహిళ



పవన్ పుట్టిన రోజున.. జనసేన

## యువజన విభాగం ఆవిష్కరణ




# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం ఆగస్ట్ 31, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


దేశవ్యాప్తంగా

# నీట్ పీజీ 2026 పరీక్ష

మొత్తం 2.65 లక్షల మందికి పైగా హాజరైన అభ్యర్థులు

జైపూర్‌లో విద్యుత్ అంతరాయం... 2,445 మందికి మళ్లీ పరీక్ష

సెప్టెంబర్ 5న ప్రభావిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణ

భారీ భద్రత, నిఘా మధ్య పరీక్షలు నిర్వహించిన ఎన్‌బీఈఎంఎస్



డ్రగ్స్‌కు బానిసైతే.. వ్యక్తికే కాకుండా

# సమాజానికే నష్టం

డ్రగ్స్ కు బానిసైతే వ్యక్తికే కాదు సమాజానికీ నష్టం

దేశం డ్రగ్స్ రహిత భారత్ గా మారాలి

మాదక ద్రవ్యాల వల్ల నష్టాలు అధికం



**న్యూఢిల్లీ:** దిల్లీ: క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవితను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎటువంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు. ఆదివారం మన్‌కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ..ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు'మాదక ద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తీ, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం వివరాలు2లో..

# మూడు దశాబ్దాల నిరీక్షణ

రేపు వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన

ప్రాజెక్టును పూర్తి చేయడంపై సర్వత్రా హర్షం

తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు

కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధికి రెక్కలు వస్తాయని ఆశాభావం

'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' పేరుతో ఘనంగా వేడుకలు



**వెలిగొండ :** ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడనుంది. కరవు నేలకు కృష్ణమ్మ జలాలు పరుగులెత్తనున్నాయి. మార్కాపురం జిల్లాతో పాటు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు పీడిత ప్రాంతాల తలరాతను మార్చగల వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మార్కాపురం జిల్లాలో పర్యటించి, ప్రాజెక్టు తొలి దశను (ఫేజ్-1) లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం, 1996 మార్చి 5న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఇదే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు, ఇప్పుడు తన చేతుల మీదుగానే తొలి దశను ప్రారంభించనుండటం ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది. 'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' పేరుతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.జీవనాధార ప్రాజెక్టుతో కొత్త అధ్యాయతీవ్ర వర్షాభావం, అడుగంటిన భూగర్భ జలాలు, ఫ్లోరైడ్ భూతంతో దశాబ్దాలుగా అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండ కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదు, అదొక జీవనాధారం. శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు తరలించి, అక్కడి నుంచి కాలువల ద్వారా సాగు, తాగునీటి అవసరాలు తీర్చడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. తొలి దశ ప్రారంభంతో 10.70 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నారు. దీని ద్వారా తక్షణమే 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 4 లక్షల మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందనుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే మొత్తం 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 మండలాల్లోని సుమారు 23 లక్షల మందికి తాగునీటి భద్రత లభిస్తుంది. ఈ వివరాలు2లో..

# మరో భూ స్కామ్ ఆరోపణలు

భూ కుంభకోణంపై హరీశ్ రావు ఫైర్.. సీఎం రేవంత్‌కు లేఖ

రేవంత్ రెడ్డి సర్కార్ రియల్ ఎస్టేట్ ఏజెన్సీ

రూ. 500 కోట్ల భూమిని..

87 కోట్లకే ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం.

ప్రభుత్వ భూములను ధారాదత్తం చేయడం ఆపాలి



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, అజామాబాద్‌లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధీనంలో ఉన్న సుమారు 3 ఎకరాల 23 గుంటల (15,984 గజాలు) భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారుబహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.500 కోట్ల విలువైన ఈ భూమిని కేవలం రూ.87 కోట్లకే ఓ ప్రైవేటు వ్యక్తికి అప్పగించే ప్రయత్నం జరుగుతోందని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని చెల్లించేందుకు ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నప్పటికీ.. ఆ సంస్థను కాదని ప్రైవేటు వ్యక్తికి భూమిని అప్పగించడానికి గల కారణాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి రియల్ ఎస్టేట్ సంస్థలా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేటు సంస్థకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చి ప్రభుత్వ హక్కును నిర్ధారించిందని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆ తీర్పును పట్టించుకోకుండా భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని వివరాలు2లో..

# మోదీకి అరుదైన గౌరవం.

ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం

'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం

చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్

30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న

భారత నేతగా మోదీ రికార్డు

తాష్కెంట్‌లో ఇరు దేశాల

మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు



**ఉజ్బెకిస్థాన్:** ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధానిప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం..!భారత ప్రధాని నరేంద్ర మోదీ అంతర్జాతీయ దౌత్య చరిత్రలో మరొక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌కు చేరుకున్న ప్రధాని వివరాలు2లో..

# ఆర్ఎస్ఎస్ పాత ట్రిక్‌నే వాడుతోంది.. ఒవైసీ

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

ఆర్ఎస్ఎస్ ఆడే పాత నాటకమని విమర్శించిన ఒవైసీ

ఆర్ఎస్ఎస్‌కు రెండు నాల్కల ధోరణి ఉంటుందని ఆరోపణ

ముస్లింలు, క్రైస్తవులను అంతర్గత

శత్రువులుగా చూశారన్న అసద్ గోల్వాల్కర్, హెడ్గేవార్

రచనల గురించి ప్రస్తావించిన ఎంపీ

యూసీసీ, మతమార్పిడి నిరోధక చట్టాల వెనుక ఆర్ఎస్ఎస్

భావజాలమేనని వ్యాఖ్య



# మరో జల ప్రళయం.. మరో హై అలర్ట్ జారీ



నేపాల్‌లోని భోటే కోశి

నదికి ఆకస్మిక వరద హెచ్చరిక జారీ

నదిలో ప్రవాహం పెరిగిన శబ్దాలు రావడంతో

అప్రమత్తమైన అధికారులు

రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల ప్రజలు

జాగ్రత్తగా ఉండాలని సూచన

**నేపాల్:** ఇటీవలే హిమానీనదం విస్ఫోటనం కారణంగా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న నేపాల్‌ను మరో ముప్పు భయపెడుతోంది. భోటే కోశి నదిలో నీటి ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో జాతీయ విపత్తు అవాయ తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) నేడు తీవ్ర వరద హెచ్చరికలు జారీ చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, స్థానిక అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త వివరాలు2లో..

## విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి.

రేపు ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్



## దేశవ్యాప్తంగా నీట్ పీజీ 2026 పరీక్ష

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ 2026 పరీక్ష ఆగస్టు 30న ప్రారంభమైంది. నిర్దేశిత కేంద్రాలలో 2,73,000 మందికి పైగా వైద్య పట్టభద్రులు హాజరుకాగా, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (చీదీజుమీ) నిర్వహించే ఈ పరీక్ష ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒకే సెషన్‌లో కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుంది. మొత్తం 180 ప్రశ్నలకు 210 నిమిషాల్లో సమాధానాలు గుర్తించాల్సి ఉంటుంది. ఏపీలో 21 జిల్లాల్లోని 76 కేంద్రాల్లో 18,700 మంది అభ్యర్థులు హాజరు కాగా, తెలంగాణలో 14 జిల్లాల్లోని 56 కేంద్రాల్లో 17,600 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు. ఈ ఏడాది నీట్ పీజీ పరీక్ష విధానంలో కేంద్రం మార్పులు చేసిన విషయం తెలిసిందేతమిళనాడులోని చెన్నై, కాంచీపురం, ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా, అలాగే ఢిల్లీలోని మోహన్ ఎస్టేట్ వంటి నగరాల్లోని పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకున్న వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి. భారతదేశం అంతటా పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సులలో ప్రవేశం కల్పించడానికి చీజుజు ూ+ పరీక్ష నిర్వహిస్తారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) ఆధ్వర్యంలో మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో నిర్వహించిన చీజుజు ఖ+ 2026 పరీక్షకు కొనసాగింపుగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ప్రశ్నపత్రం లీక్ అయిందన్న ఆరోపణల నేపథ్యంలో తొలుత నిర్వహించిన చీజుజు ఖ+ పరీక్ష రద్దు కాగా, దీనివల్ల ప్రభావితమైన అభ్యర్థుల కోసం చీూ జూన్ 21న పునఃపరీక్షను నిర్వహించాలని నిర్ణయించింది. భారత్, విదేశాలలో పరీక్షా కేంద్రాలతో కూడిన చీజుజు ఖ+ 2026 కోసం సుమారు 22.79 లక్షల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. మే 3న జరిగిన పరీక్షకు సంబంధించి ఆరోపించబడిన అక్రమాలు, ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలపై విచారణ జరిపిన తర్వాత, ఆ పరీక్ష రద్దు చేయబడింది. తదనంతరం తిరిగి నిర్వహించబడింది.

# విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి..

ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య రంగం మరో కీలక మైలురాయిని అందుకోబోతోంది. ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ూ×+) ఆసుపత్రి ఇప్పుడు విశాఖపట్నంలో తన శాఖను ఏర్పాటు చేయనుంది. ప్రజాప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ నగరంగా ఎదుగుతున్న విశాఖలో, ఈ ప్రపంచ స్థాయి వైద్య సంస్థ రాక ఆరోగ్య రంగానికి మరింత బలాన్ని చేకూర్చనుంది. నగరంలోని ఎండాడ ప్రాంతంలో నిర్మించనున్న ఈ ఆసుపత్రికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, రాష్ట్ర ప్రజలు ఇకపై అత్యున్నత వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుందిభారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలువిశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు



అందించనున్నారుప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళికవిశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత.మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుందిపరిశోధన, శిక్షణకు పెద్దపీవైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారువైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కేర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## మరో భూ స్కామ్ ఆరోపణలు

మొదటి పేజి తరువాయి

ఆరోపించారుబీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రైవేటు శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడామని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకవైపు పేదలపై ఒత్తిడి పెంచుతూ.. మరోవైపు విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అప్పగిస్తోందని విమర్శించారు.సామాన్యుల ఇళ్లను 22ఏ జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం.. మరోవైపు విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటుకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు.అజామాబాద్ భూముల వ్యవహారం ఒక్కటే కాదని.. కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దందా కొనసాగిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ఇష్టారాజ్యంగా విక్రయిస్తూ పోతే.. భవిష్యత్తులో ప్రజా అవసరాల కోసం గుడి, బడి, చివరకు శ్మశానానికి కూడా ప్రభుత్వ భూమి మిగలదని వ్యాఖ్యానించారు.అజామాబాద్ భూమికి సంబంధించిన కేటాయింపును తక్షణమే రద్దు చేసి.. భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# మోదీకి అరుదైన గౌరవం.

మొదటి పేజి తరువాయి

మోదీకి ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ అత్యంత ఘన స్వాగతం పలికారు. అంతేకాకుండా, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో ప్రపంచ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను పెంచడంలో ప్రధాని మోదీ చూపిన అసాధారణ దౌత్య ప్రతిభకు గుర్తింపుగా ఉజ్బెకిస్థాన్ దేశపు అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ఓలీ దరజాలీ దోస్లిక్' ని ప్రధానం చేశారు. తాష్కెంట్‌లో జరిగిన అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు మిర్జియోయేవ్ స్వయంగా ఈ విశిష్ట పురస్కారాన్ని మోదీకి అందజేశారు. ప్రధాని మోదీకి లభించిన 26వ అంతర్జాతీయ అత్యున్నత పౌర పురస్కారం కావడం విశేషఈ ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో భావోద్వేగంగా ప్రసంగించారు. ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం మరియు ప్రజలు తనపై చూపించిన అమితమైన ప్రేమ, నమ్మకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ 'దోస్లిక్' అంటే ఉజ్బెకిస్థాన్ భాషలో 'స్నేహం' అని అర్థమని, భారతదేశంలో కూడా స్నేహితుడిని 'దోస్త్' అని పిలుచుకుంటామని పేర్కొన్నారఈ భావనాత్మక పోలిక రెండు దేశాల సాంస్కృతిక సంబంధాలకు నిదర్శనమని చెప్పారు. ఈ గౌరవం కేవలం తన ఒక్కడికి దక్కినది కాదని, 140 కోట్ల మంది భారతీయ ప్రజల కష్టానికి, ప్రతిభకు లభించిన గుర్తింపు అని సగర్వంగా ప్రకటించారు. ఈ అత్యున్నత అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు మరియు భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చిరకాల మైత్రికి అంకితం ఇస్తున్నట్లు మోదీ వెల్లడించారురెండు దేశాల అగ్రనేతల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో కీలక రంగాలపై విస్తృత ఒప్పందాలు కుదిరాయి. 'వికసిత్ భారత్ 2047' సాధన దిశగా భారత్ వేస్తున్న వేగవంతమైన అడుగులు, 'యాంగి ఉజ్బెకిస్థాన్' (నూతన ఉజ్బెకిస్థాన్) విజన్‌లు పరస్పరం సహకరించుకునేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రధానంగా వ్యాపారం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ రంగం ఇంధన భద్రత రంగాల్లో 10కి పైగా కీలక రంగాలు వేగవంతమైన వృద్ధిని సాధించేందుకు ఒప్పందాలు చేసుకున్నారుమధ్య ఆసియా ప్రాంతంలో భారతదేశానికి ఉజ్బెకిస్థాన్ ఒక వ్యూహాత్మక భాగస్వామి అని ప్రధాని స్పష్టం చేశారు. ఈ పర్యటన ముగించుకుని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరగనున్న 26వ షాంఘై సహకార సంస్థ (ూజూ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశ గళం మరింత బలంగా వినిపించడానికి ఈ పురస్కారం ఒక ఉత్ప్రేరకంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మరో జల ప్రళయం.. మరో హై అలర్ట్ జారీ

మొదటి పేజి తరువాయి

చర్యలు తీసుకోవాలని సూచించింది.టిబెట్ సరిహద్దు సమీపంలో హిమాలయాల్లో హిమానీనదం కూలిపోవడంతో అనేక గ్రామాలు ధ్వంసమై, భారీ వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పెను విషాదం నుంచి కోలుకోకముందే ఇప్పుడు భోటే కోశి నది నుంచి మరో ప్రమాదం పొంచి ఉంది"భోటే కోశి నదిలో వరద ప్రవాహం పెరిగిన శబ్దాలు వినిపించినట్టు రసువా జిల్లా పరిపాలన కార్యాలయానికి సమాచారం అందింది" అని ఎన్‌డీఆర్ఆర్ఎంఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ ద్వారా వెల్లడించింది. ఈ సమాచారం మేరకు రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. నది చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తదుపరి సమాచారం అందిన వెంటనే మరిన్ని వివరాలు అందిస్తామని తెలిపింది.కొద్దిసేపటికే ఎన్‌డీఆర్ఆర్ఎంఏ మరో పోస్ట్ చేసింది. భోటే కోశిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు నివేదికలు అందుతున్నాయని, అందువల్ల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. "రసువాలోని భోటే కోశి నదిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు తెలుస్తోంది. కాబట్టి రసువా, నువాకోట్, ధాదింగ్, చిత్వాన్ సహా ప్రభావిత ప్రాంతాలలో సహాయ, పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమైన సిబ్బంది, నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని విజ్ఞప్తి చేసింది. ఈ ఆకస్మిక పరిణామంతో నేపాల్ అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. సహాయక బృందాలను అప్రమత్తం చేస్తూ, నష్టం జరగకుండా చర్యలు ముమ్మరం చేసింది.

### యూరప్‌లోనే ఎత్తైన పర్వతాన్ని
## అధిరోహించిన భారత మహిళ



ఉత్తర్‌ప్రదేశ్ లోని సీతాపూర్ జిల్లాకు చెందిన 43ఏళ్ల శివానీ మెహ్రోత్రా యూరప్‌లోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఆమె రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్‌పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వృత్తిరిత్యా యోగా టీచర్ అయిన శివానీ ఫుల్-హాఫ్ మారథాన్‌లతో పాటు 50 కిలోమీటర్ల పరుగును కూడా పూర్తి చేసి అల్ట్రా-రన్నర్‌గా పేరుపొందారు. ఆగస్టు 8న ఆమె ముంబయి నుంచి దుబాయ్ మీదుగా రష్యా చేరుకున్నారు. అనంతరం స్థానిక ట్రెక్కింగ్ కంపెనీ సహకారంతో ఆగస్టు 15న నాలుగు గంటలపాటు ట్రెక్కింగ్ చేసి, మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని చేరుకున్నారు. తాజాగా భారత్‌కు తిరిగి వచ్చిన ఆమె తన అనుభవాలను పీటీఐతో పంచుకున్నారు.'పర్వతాలను అధిరోహించాలని కాలేజీ సమయంలో కలలుకనేదాన్ని. నా కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో వాటిని నిజం చేసుకోగలుగుతున్నా. హిమాలయాలలోని పలు ప్రాంతాలతో పాటు కశ్మీర్, లద్ధాఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని పలు పర్వతాలను ఎక్కాను. మౌంట్ కిలిమంజారోనూ అధిరోహించాను. ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడమే నా ఆశయం. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నమ్ముతాను. ఒక ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించేటప్పుడు వయసు కంటే పట్టుదల, క్రమశిక్షణే ముఖ్యం' అని శివానీ పేర్కొన్నారు.

# మూడు దశాబ్దాల నిరీక్షణ

మొదటి పేజి తరువాయి

జలాలు అందుబాటులోకి రావడంతో వ్యవసాయ రంగంలో అనిశ్చితి తొలగిపోయి, వివిధ రకాల పంటలు పండించేందుకు మార్గం సుగమమవుతుంది. భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గి, ఉద్యానవనం, ఆగ్రో ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి ఊతమిస్తుంది. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, వలసలకు శాశ్వతంగా అడ్డుకట్ట పడనుందిసంకల్పం నుంచి సాకారం వరకు... 30 ఏళ్ల ప్రయాణ1996లో చంద్రబాబు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు ప్రయాణం అంత సులభంగా సాగలేదు. సొరంగాల నిర్మాణం, భూసేకరణ, నిర్వాసితులకు పునరావాసం వంటి క్లిష్టమైన సాంకేతిక, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ పనులు కొనసాగాయి. 2024లో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే, వెలిగొండను అత్యంత ప్రాధాన్యతా ప్రాజెక్టుగా గుర్తించి పనులను పరుగులు పెట్టించింది. ముఖ్యంగా, ప్రాజెక్టు పురోగతికి అడ్డంకిగా మారిన నిర్వాసితుల పరిహారంపై ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం 48 రోజుల వ్యవధిలోనే నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది.అంతేకాకుండా, గెజిట్, జాబితాలలో పేర్లు లేని వారికి రూ.169 కోట్లు, 2019 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షల చొప్పున అదనపు పరిహారం ప్రకటించి వారిలో భరోసా నింపింది. 'శంకుస్థాపన చేసింది చంద్రబాబే, ప్రారంభిస్తున్నదీ చంద్రబాబే' అనే అరుదైన ఘట్టానికి ఆగస్టు 31వ తేదీ వేదిక కానుండటంతో స్థానిక ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయిముఖ్యమంత్రి పర్యటన వివరాలుసోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం జిల్లాలో ఈ క్రింది షెడ్యూల్ ప్రకారం పర్యటించనున్నారు:ఉదయం 9:30: ఉండవల్లి నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరుతారఉదయం 10:15: మార్కాపురం జిల్లా, దోర్నాల మండలం, గంటవానిపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారుఉదయం 10:25: రోడ్డు మార్గంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ వేదిక వద్దకు చేరుకుంటారుఉదయం 10:35 - 11:20: ప్రత్యేక పూజలు నిర్వహించి, పైలాన్‌ను ఆవిష్కరించి, గేట్లను ప్రారంభించి కృష్ణా జలాలను విడుదల చేస్తారుఉదయం 11:30: గంటవానిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారుమధ్యాహ్నం 1:30: సభ అనంతరం తిరుగు ప్రయాణమవుతారమధ్యాహ్నం 2:15: ఉండవల్లి నివాసానికి చేరుకుంటారఈ చారిత్రక ఘట్టంతో మార్కాపురం సహా రాయలసీమ కరవు పీడిత ప్రాంతాల అభివృద్ధికి కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు.

### పవన్ పుట్టిన రోజున.. జనసేన
## యువజన విభాగం ఆవిష్కరణ

అమరావతి: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 2న జనసేన యువజన విభాగాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆ పార్టీ తెలిపింది. పిఠాపురంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. యువజన విభాగం, లోగో, గీతాన్ని ఆవిష్కరించనున్నారు.ప్రస్తుతం పవన్ కల్యాణ్ కేరళలో చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆన్‌లైన్ ద్వారా పార్టీ శ్రేణులకు సందేశం ఇవ్వనున్నట్లు పార్టీ తెలిపింది. యువజన విభాగం ఏర్పాటు ఉద్దేశం, లక్ష్యాలు, యువతలో రాజకీయ చైతన్యం తదితర అంశాలపై పవన్ దిశానిర్దేశం చేయనున్నారు. యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జనసేన తెలిపింది.

## అది ఆర్ఎస్ఎస్ ఉపయోగించే పాత ట్రిక్: అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్ :ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన తాజా వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "భారత్‌లో ముస్లింలు ఉండకూడదని భావించేవాడు హిందువే కాదు" అని భగవత్ పేర్కొనడంపై ఒవైసీ స్పందిస్తూ.. ఇది ఆర్ఎస్ఎస్ ఉపయోగించే పాత ట్రిక్ అని, వారి ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని దుయ్యబట్టారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ మేరకు తన అభిప్రాయాలను పంచుకున్నారుఆర్ఎస్ఎస్‌కు రెండు రకాల మాటలు ఉంటాయని, ప్రపంచానికి ఒకటి, తమ సొంత సభ్యులకు మరొకటి చెబుతారని ఒవైసీ ఆరోపించారు. ముస్లింలు, ఇతర మైనారిటీల పట్ల వారి ప్రధాన సిద్ధాంతకర్తలు, రచయితలు ఏం చెప్పారో ఆర్ఎస్ఎస్ ఎన్నడూ ఖండించలేదని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్, నాడు గాంధీజీ ప్రతిపాదించిన హిందూ-ముస్లిం ఐక్యతను వ్యతిరేకించడం వల్లే కాంగ్రెస్‌ను వీడారని ఒవైసీ పేర్కొన్నారు. అలాగే, మరో సిద్ధాంతకర్త గోల్వాల్కర్.. ముస్లింలు, క్రైస్తవులను దేశానికి 'అంతర్గత ముప్పు'గా అభివర్ణించారని ఆయన తన పోస్టులో ప్రస్తావించారు.గుజరాత్‌లో ముస్లింలపై జరిగిన దాడులను కూడా ఒవైసీ గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ ముసుగు పాలనలోనే ఆ దారుణాలు జరిగాయని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ), క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్న మతమార్పిడి నిరోధక చట్టాలు, యూఏపీఏ వంటి కఠిన చట్టాల దుర్వినియోగం వెనుక ఆర్ఎస్ఎస్ భావజాలమే ఉందని ఆయన విమర్శించారు.ఈ నేపథ్యంలో, సావర్కర్, హెడ్గేవార్, గోల్వాల్కర్ వంటి వారి విషపూరిత రచనలలోని కొన్ని భాగాలను భగవత్ బహిరంగంగా చదివి వినిపించాలని, ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ నిజస్వరూపంపై ప్రజలే ఓ నిర్ణయానికి వస్తారని ఒవైసీ సవాల్ విసిరారు.

అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజమద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తు పదార్థాలకు దూరం కావొచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారుపీఎం స్వనిధి యోజనవీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేథ?క్న్నారు. దీనిద్వారా దాదాపు 46శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశాంమోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారప్రధాని మోదీకి (్రవీ వీశీఉఱ) మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. ఉజ్బెకిస్థాన్ అత్యున్నత 'ఒలియ్ దరాజాలి దస్లిక్' పురస్కారాన్ని అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆయనకు అవార్డు అందజేశారు. ఇది మోదీకి లభించిన 36వ అంతర్జాతీయ పురస్కారం. ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని..దీనిని ఇరుదేశాల మధ్య ఉన్న శాశ్వత బంధానికి అంకితం చేస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. యురేనియం సరఫరా కోసం భారత్-ఉజ్బెకిస్థాన్ దీర్ఘకాలిక ఒప్పందాన్ని చేసుకోనున్నట్లు ప్రకటించారు. మరిన్ని ఒప్పందాలపైనా చర్చలు జరుపుతున్నామన్నారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ,ఆగస్టు ,31, 2026
www.trinetnews.com

# జగిత్యాల వెలుమ సంక్షేమ మండలి గణేష్ ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

జగిత్యాల పద్మనాయక ఏసీ కళ్యాణ మంటపం లో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి, గణేష్ ఉత్సవ కమిటీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాగర్ రావు,ప్రధాన వేణుగోపాల్ రావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాగి రామారావు,కార్యవర్గ సభ్యులు,ఉత్సవ కమిటీ



సభ్యులు సంఘం సభ్యులు, తదితరులు



పాల్గొన్నారు.

## రాయికల్ మండలం పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండల తాట్లవాయి గ్రామంలో చీటి మంగ రవీందర్ రావు,చిట్యాల కీర్తన గంగాధర్,అల్లీపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి రాజమ్మ గంగారం లా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉపసర్పంచ్లు నారాయణ, గణేష్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి

మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, సర్పంచ్ గౌతమి వెంకటేష్ టాక్స్ చైర్మన్ రాజలింగం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డీసీసీ జిల్లా కార్యదర్శి మొకీద్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు స్పందన నాయకులు దుబ్బల వేణు తిరుపతి గౌడ్ తంగెళ్ళ రమేష్ జాను గోపి వేముల సతీష్



భీమరాజు జాగిరి ప్రశాంత్ సుతారి రోజా అనుమల రాజ్ కుమార్ కన్నడ గంగాధర్ అత్తినేని వనిత నాయకులు కోల శ్రీనివాస్, అనుపురం శ్రీనివాస్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, రాగి శ్రీనివాస్, లావుడ్యా సంతోష్, బొడ్డుపెల్లి రాజశేఖర్, వెంకటేష్ గౌడ్,గంగారెడ్డి, మహిపల్ రెడ్డి, గుగ్లావత్ తిరుపతి, రాజేష్, చంద్రశేఖర్ ,మల్లేష్,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు ఇదిలా ఉండగా సారంగాపూర్ మండల నాగులూరు గ్రామానికి చెందిన జంగిల్ జల అంజన్న గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఈకార్యక్రమంలోసర్పంచ్ జంగిలి రుసేంద్ర,జంగిలి మహేష్, బీట్ల రమేష్,,ఆకుల తిరుపతి, అత్తినేని శివకుమార్, దేవయ్య, భేతి శంకర్,భూమ్మెనతిరుపతి, రాజన్న, శేఖర్, ఒగ్గు రమేష్, గంగారెడ్డి,ఇత్తడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చింతకుంట ధన్వంతరి సూర్యనారాయణ స్వామి విదియ పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ.

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

భానువాసరే శ్రావణ మాసం శుక్ల పక్షం విదియపర్వదినం సందర్భంగా జగిత్యాల జిల్లా రూరల్ మండలం చింతకుంట శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం

సూర్య భగవానుని విశిష్టత ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.



తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమములోఫౌండర్



ఇచైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్,సహాయ కోశాధికారి గోపి,భారతాల రాజసాగర్, పూరెల్లి రాజన్న,వేముల రాజేష్, యాంసానిశంకరయ్య,ప్రవీణ్ కుమార్ ప్రియదర్శిని, లక్ష్మి నారాయణ జ్యోతి,భారతి,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి..వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధి కి కృషి చేస్తా.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

జగిత్యాల పట్టణ వర్తక సంఘం లో వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు గజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమతాల శ్రీనివాస్ .ఈ సందర్భంగా అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి సమళ్ల నటశేఖర్,కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ దేవేంద్రనాథ్ కు ఘనంగా నివాళ్లు.

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,సంఘం ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు,మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్ తదితర ప్రముఖులు స్వర్గీయ పొదిల దేవేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త పొదిల రవికుమార్ తండ్రి దేవేంద్రనాథ్ శనివారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరమ పదించిన విషయం తెలిసిందే.కాగా, స్వర్గీయ దేవేంద్రనాథ్ అంత్యక్రియలు వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆదివారం ఉదయం జరిగాయి.ఆయన మృతి వార్త తెలియగానే ఢిల్లీలో ఉన్న ఎంపీ రవిచంద్ర హుటాహుటిన బయలుదేరి



ఖానాపురం చేరుకుని దేవేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఎంపీ రవిచంద్ర,ఆకుల గాంధీ,పారా నాగేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొని దేవేంద్రనాథ్ అంతిమయాత్రలో భౌతికకాయాన్ని ఉంచిన పాడే మోసి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.సంఘం ప్రముఖులు చెరుకూరి శేషగిరిరావు, పసుపులేటి వెంకట్,కాశిని శ్రీనివాస రావు,జీ.వీ.ఎల్.నర్సింహారావు, జయప్రకాష్,ఆకుల సురేష్,సుంకర చిరంజీవి,నానబాలహరీష్,హారిక,శ్రీదేవి తదితరులు స్వర్గీయ దేవేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు,ఆయన కుమారుడు రవికుమార్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమం అమలులో భాగంగా శనివారం అమలాపురం ఆర్డీవో సరళాదేవి సమక్షంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రీ-సర్వే కార్యక్రమం అమలుపై దాట్ల సుబ్బరాజు అధికారులకు పలు స్పష్టమైన సూచనలు చేశారు. రీ-సర్వే సందర్భంగా రైతులకు పూర్తి అవగాహన, సమాచారం కల్పించాలని, వారికి తలెత్తే అన్ని సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సున్నితంగా మరియు పారదర్శకంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైన అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, దేవాదాయ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి బస్సులో బంగారం, వజ్రాల ఆభరణాల చోరీ

ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

ఏపీలోని గుంటూరులో అమరావతి బస్సులోప్రయాణిస్తున్న మెకానికల్ ఇంజనీర్ బ్యాగ్ నుండి అన్కట్ డైమండ్ నెక్లెస్, బంగారు గాజులు, చెవిపోగులు చోరీకి గురయ్యాయి.

**చోరీ వివరాలు:**

ఎవరికీ అనుమానం రాకుండా బ్యాగ్ జిప్ తీసి దొంగలు ఆభరణాలను అపహరించారు. తమ వెనుక సీట్లో ప్రయాణించిన ఇద్దరిపై బాధితుడు అనుమానం వ్యక్తం చేయడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేపట్టారు.

## జగిత్యాల ప్రముఖ వైద్యులు చక్రధర్ తల్లి మీనాక్షి మరణిస్తే ఆ కుటుంబాన్ని అలాగే పలు కుటుంబాలను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026)

జగిత్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్ తల్లి మీనాక్షి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్

అలాగే కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన నీలగిరి ఆనందరావు వారి కుటుంబ సభ్యులను పరమర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంట ఆత్మ చరణ్ రావు అలాగే సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ పట్వారి కాలేజీ రంగారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి పరామర్శించి



ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుందాం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ కి చెందిన అల్లాల సాయి కుమార్, శ్రీనివాస్ రావు అనారోగ్యం తో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట నాయకులు రమణ రావు ప్రవీణ్ రావు కత్రోజ్ గిరి ఏనుగుల రాజు సాయి

జంగిలీ శశి తదితరులు ఉన్నారు.

## జగిత్యాల పట్టణ 40వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో ఖైరా బేగం రేషన్ డీలర్ షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ ఖైరా బేగం, లబ్ధిదారులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్లో గాదె అన్నపూర్ణ సంతోష్ గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గాదె అన్నపూర్ణ సంతోష్ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ

ఇందిరమ్మ ఇళ్లకు కరెంట్ స్తంభాల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేస్తుంది అని,సంబంధిత కరెంట్ అధికారులతో మాట్లాడి కరెంట్ పోల్ వేయాలని ఆదేశించారు.


జగిత్యాల కు రెండవ విడత 2వేల ఇళ్లు మంజూరు



అయ్యాయి.ఇందిరమ్మ ఇళ్లు చివరి బిల్లు మంజూరు కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బాకాయిలు విడుదల కాలేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం బిల్లు ప్రభుత్వమే చెల్లింపులు చేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రెడ్డి ఉప సర్పంచ్ అనిత గంగాధర్, బియ్య సాగర్, పన్నాల మహిపాల్ రెడ్డి,కోడిపెల్లి సురేష్, దుమాల రాజేష్, గిద్దె శంకరయ్య, నక్క అనిల్, తదితర నాయకులు పాల్గొన్నారు

## అంక్సాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం




ట్రై నెట్ న్యూస్: 30,ఆగస్టు 2026

వేల్పూర్ మండలం లోని అంక్సాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ టీ కప్పులు మరియు ప్లాస్టిక్ ప్లేట్లు ప్లాస్టిక్ గ్లాసులు వీటిని నిషేధిస్తున్నామని సర్పంచ్ తిట్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్,



గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్ణయం తీర్మానించింది. పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్లాస్టిక్ బదులుగా స్టీల్ గ్లాసులు స్టీల్ ప్లేట్లు కప్పులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం ,ఆగస్టు ,31, 2026

www.trinetnews.com

## శీర్షిక: సృష్టి రహస్యాలు, విజ్ఞానం, శూన్యం మరియు దేవుని ఉనికిపై ప్రత్యేక ఆధ్యాత్మిక విశ్లేషణ

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

ఆధునిక విజ్ఞాన శాస్త్రం మరియు భారతీయ సనాతన ఆధ్యాత్మిక చింతనల మధ్య సంబంధంపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రకృతి నియమాలను, అణువుల రహస్యాలను శోధిస్తున్న సైన్స్‌కు, సృష్టి మూలాలను ధ్యానం ద్వారా అన్వేషించిన రిషుల తపస్సుకు మధ్య ఉన్న అవినాభావ సంబంధంపై సరికొత్త చర్చ తెరపైకి వచ్చింది.

సృష్టిమరియుఅణువుల నిర్మాణం: ఆధునిక ప్రయోగశాలల్లో మైక్రోస్కోప్‌ల ద్వారా అణువుల కదలికలను, శక్తి తరంగాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల పరిశోధనలు ఆశ్చర్యపరుస్తున్నాయి.

ఆధ్యాత్మిక అన్వేషణ: మరోవైపు, ప్రకృతి ఒడిలో ఏకాగ్రతతో తపస్సు చేసే ఋషులు తమ అంతరదృష్టి ద్వారా విశ్వ రహస్యాలను, పరమాత్మ తత్వాన్ని శోధిస్తారని మన పురాణాలు చెబుతున్నాయి.

దేవుడు, శూన్యం మరియు మానవ జన్మ రహస్యం: అసలు దేవుడు ఉన్నాడా లేడా అనే మీమాంసలో మనిషి నిత్యం కొట్టుమిట్టాడుతుంటాడు. కనిపించే ప్రతి వస్తువూ ఒకరోజు పట్టుకోలేనంతగా, పూర్తిగా శూన్యమైపోతుంది. ఈ విశ్వం,



మన మానవ జన్మ కూడా అదే శూన్యం నుంచి వచ్చి చివరకు మళ్లీ శూన్యంలోనే కలిసిపోతాయి. ఇదే సృష్టిలోని పరమ సత్యమని తాత్విక చింతనలు వివరిస్తున్నాయి.

విజ్ఞానం – తపస్సు సమన్వయం: భౌతిక ప్రపంచాన్ని శాస్త్రం విశ్లేషిస్తుంటే, ఆ భౌతిక జగత్తుకు ఆధారమైన అంతర్లీన శక్తిని ఆధ్యాత్మికత నిరూపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ అద్భుత సృష్టికి మూలం ఏమిటి, దేవుని ఉనికి మరియు శూన్య భావనల మధ్య ఉన్న సంబంధం ఏమిటి అనే అంశాలపై జరుగుతున్న ఈ పరిశోధనలు మానవుడికి ప్రకృతి పట్ల మరింత లోతైన అవగాహనను కల్పిస్తున్నాయి.

## అప్పుల బాధతో గ్రానైట్ ఉద్యోగి బలవన్మరణం



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

పలనాడు జిల్లా చిలకలూరిపేటలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ గ్రానైట్ కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన వెలుగు చూసింది.

**ఘటన వివరాలు:**

స్థానిక ఆర్టీసీ కాలనీ సమీపంలోని ఎన్వీ నారాయణ కాలనీ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న నేరెళ్ల ఏడుకొండలు (39) గ్రానైట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా విపరీతమైన అప్పుల భారంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

**పోలీసుల దర్యాప్తు:**

ఆర్థిక ఒత్తిళ్లను తట్టుకోలేక ఆయన ఈ చరమ నిర్ణయానికి (ఆత్మహత్యకు) పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ దుర్ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఈ వార్తకు సంబంధించి ఇంకా ఏమైనా వివరాలు చేర్చవలసి ఉందా

## పీఎంఏవై ఆవాస్ యోజన 2.0 ఇళ్ల పరిశీలన

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

మాచర్ల పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద కొత్తగా మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఎండీ, స్పెషల్ సెక్రటరీ హెఫ్సిబా రాణి కోర్లపాటి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**స్థానిక పరిశీలన మరియు చర్చ:**

ఈ పర్యటనలో భాగంగా ఆమె లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, లబ్ధిదారులకు మరియు అధికారులకు తగిన పలు సూచనలు చేశారు. అలాగే ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

**పాల్గొన్న అధికారులు:**



ఈ కార్యక్రమంలో సీఈ టి. వేణుగోపాల్, పల్నాడు స్పెషల్ ఆఫీసర్ శంకర్‌రావు, జిల్లా హౌసింగ్ పీడీ పి. ప్రసాద్, డీఈఈ బాలాజీ నాయక్, పల్నాడు జిల్లా డీఈలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ యర్రయ్యను పరామర్శించిన బొల్లా



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

పల్నాడు జిల్లా ఈపూరు మండలం బొమ్మరాజపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసి, మాజీ సర్పంచ్ కొండవర్తి యర్రయ్య అనారోగ్యంతో నరసరావుపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**పరామర్శ వివరాలు:**

ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, పీఏసీ మెంబర్ బొల్లా బ్రహ్మనాయుడు ఆసుపత్రికి చేరుకుని యర్రయ్యను పరామర్శించారు. అక్కడ వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

## గుంటూరు ఛానల్ పొడిగింపులో రాజీలేదు - ఏలూరి

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

గుంటూరు ఛానల్ను పర్చూరు వరకు పొడిగించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఏడు దశాబ్దాల కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు.

**సాగు, తాగునీరే లక్ష్యం:**

ఛానల్ విస్తరణతో నియోజకవర్గంలోని సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటితో పాటు ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడు, ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తున్నాయని వెల్లడించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్

### పిల్లలకు అందుతున్న సేవలపై ఆరా.. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్యాంరావ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యాబోధన, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలును పరిశీలించారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ సేవలు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, పిల్లల హాజరు, వారికి అందుతున్న సౌకర్యాలపై అంగన్వాడీ సిబ్బందిని సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివాజీ పటేల్, అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీవల్లిక, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు గంగామణి, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతము నుండి ఇసుక అక్రమ రవాణా మామూళ్లతో అధికారూలు ,కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల..-అండదండలతో బోర్నపల్లి గోదావరి గంగ నుండి ఇసుక అక్రమ రవాణా

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

గోదావరి పరివాహక ప్రాంతం నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది ప్రతిరోజు ఎన్నో ట్రాక్టర్లు లారీలు టిప్పర్ల ద్వారా లెక్కలేనన్ని వాహనాల ద్వారా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది ఈ రవాణాకు ముఖ్య కారకులు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా!

లేక వారి మామూలు వారికి వచ్చాయా!!

లేక అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అండదండల తోనా–?

గోదావరి పరివాహక ప్రజలు అనుకుంటున్నారు కనీసం గోదావరి పక్కనే గల గ్రామాల వారు కూడా తప్పనిసరి ఎమ్మార్వో పర్మిషన్ తో ఇసుక తీసుకెళ్తే బ్రోకర్లు మాత్రం అధికారులు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల అండదండలతో ఇష్టాను రీతిగా ఇసుకను తరలిస్తున్నారు

ఈ విషయంలో ఇప్పటివరకు ఇసుక టిప్పర్ వాళ్లను లారీల వాళ్లను వారు చెప్పేది ఒకటి మాకు రాజకీయ అండదండలు ఉన్నాయి అధికారులకు మామూలు కూడా ఇవ్వడం జరిగిందని వారు అంటున్నారు ఈ విషయంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామా ప్రజలు కోరుతున్నారు దానికి ఉదాహరణగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గోదావరి



గంగనుండి పెద్ద టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్నారని స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి భారీగా వాహనాలతో ఇసుక తరలింపు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు, గంగనుండి ఇసుకను తరలించేందుకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనుమతులు ఉంటే ఎంత మేరకు తవ్వకాలను అనుమతి ఇచ్చారు? నిర్ణీత ప్రాంతం, పరిమితులకు మించి ఇసుక తరలిస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

భారీ టిప్పర్లు.. భారీ అనుమానాలు!

చిన్న వాహనాలతో కాకుండా భారీ టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తుండడంతో ఈ వ్యవహారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు, ఇసుక రవాణా జరుగుతున్న ప్రాంతాలను రెవెన్యూ, మైనింగ్ అధికారులు




క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు, బోర్నపల్లి గంగనుండి ఇసుక తరలింపు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, అక్రమ రవాణా జరుగుతున్నట్లు తేలితే వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు, బోర్నపల్లి గంగలో ఇసుక తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి అనుమతులు– పర్మిట్లు పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రములో కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి..

### -మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో కార్యాచరణ

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా వారి వైఫల్యాలను ఎండగట్టడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారుఉద్యమ ప్రణాళికను ఖరారు చేయడం పక్కా వ్యూహాత్మక అడుగు కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో క్షేత్రస్థాయి నిరసనలకు సమాయత్తం కావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుంది.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను ఖరారు చేశారు.

భాతర రాష్ట్ర సమితి సెప్టెంబర్ 2 నుంచి 8 రోజుల పాటు జరిగే నిరసన కార్యక్రమాలపై వివరించారు

ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, మహిళలకు



నిరుద్యోగ భృతి వంటి నెరవేరని వాగ్దానాలపై నిలదీయాలని కోరారు

ధర్మపురి నియోజకవర్గంలో నిలిచిపోయిన మౌలిక వసతులు మరియు ఉపాధి రహిత సమస్యలపై క్షేత్రస్థాయి పోరాటం చేయాలని ఆయన అన్నారు

కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రతి ఇంట్లోనూ గ్రామంలోనూ ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు..

రాబోయే రోజుల్లో ఈ నిరసన ఉద్యమం ధర్మపురి నియోజకవర్గంతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో ఎంతటి ప్రభావం చూపుతుందో చూడాలి.

కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం




కాకుండా,ప్రతి గ్రామంలోనూ ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వాన్ని నిలదీసేలా ముమ్మర కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

పార్టీ అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల నాయకత్వంలోకాంగ్రెస్వైఫల్యాలనుఎండగడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతామని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది.

ఈ సమావేశంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోనిబిఆర్ఎస్ముఖ్యనేతలు,ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాయికల్ పట్టణ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు బోధకులకు సన్మానం

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

ప్రముఖ కవి, తెలుగు భాషాభిమాని గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు యందు శనివారం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో తెలుగు బోధించే ఉపాధ్యాయులను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

తెలుగు భాష మనసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని. మాతృభాషపై ప్రతి ఒక్కరూ గౌరవాభిమానాలు పెంపొందించుకోవాలని సూచించారు. మాతృభాషను ప్రేమించి, నిత్య



జీవితంలో తెలుగు వినియోగాన్ని పెంచాలని ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వరశర్మ పిలుపునిచ్చార ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్ మురళి గౌడ్ మ్యాకల రమేష్ బత్తిని భూమయ్య దాసరి గంగాధర్ మచ్చ శేఖర్ ఆడెపు రాంప్రసాద్ కురుమ సుదర్శన్ రెడ్డి బాలే నిఖిల్ సాంబార్ శ్రీను పులి రమేష్ సామల్ల సత్యనారాయణ తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,అలీరాజా, హైమవతి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నివాసంలో రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మన్

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నివాసంలో ఆత్మీయ వాతావరణంలో రాఖీ వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి, లక్ష్మన్ ఎమ్మెల్యే ని సోదర భావంతో కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సోదరభావం, మానవతా విలువలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధిగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.



రక్షాబంధన్ సందర్భంగా ఎమ్మెల్యే కి రాఖీ కట్టి, ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, అవకాశం కలగాలని జ్యోతి ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే కూడా జ్యోతికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే ఆత్మీయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ



బంధాలను గౌరవించడం, సమాజంలో పరస్పర సహకారం మరియు సోదరభావాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఆత్మీయత, ఆనందం వెల్లివిరిసింది పార్టీ నాయకులు వున్నారు

# మహాలక్ష్మి ఆలయంలో హుండీ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

త్రై నెట్ న్యూస్‌ 30,ఆగస్టు 2026




తానూర్ మండలం మొగిలి గ్రామంలోని మహాలక్ష్మి ఆలయంలో హుండీ పగులగొట్టి నగదు చోరీ చేసిన కేసులో నిందితుడిని తానూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.
పోలీసుల వివరాల ప్రకారం, మొగిలి గ్రామానికి చెందిన సిద్దులోళ్ల లక్ష్మణ్ (40) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. మద్యానికి అలవాటు పడిన లక్ష్మణ్, తన వద్ద డబ్బులు లేకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు.
ఈ క్రమంలో 27-08-2026 తెల్లవారుజామున సుమారు 02:00 గంటలకు మొగిలి గ్రామంలోని మహాలక్ష్మి ఆలయానికి వెళ్లి, ఎవరూ లేని సమయంలో హుండీని బలంగా లాగి తెరిచి అందులో ఉన్న సుమారు రూ.5,000 నగదును చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది.
చోరీ జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామస్తులను విచారించి, ఘటన జరిగిన సమయంలో గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగిన వ్యక్తుల గురించి ఆరా తీశారు. గ్రామస్తుల నుంచి సేకరించిన సమాచారం మరియు వారి వాంగ్మూలాల ఆధారంగా లక్ష్మణ్‌పై అనుమానం రావడంతో, పోలీసులు అతని ఇంటికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో లక్ష్మణ్ మహాలక్ష్మి ఆలయంలో హుండీని పగులగొట్టి నగదు చోరీ చేసినట్లు నేరాన్ని అంగీకరించాడు. చోరీ చేసిన నగదును మద్యం సేవించడానికి ఖర్చు చేసినట్లు తెలిపాడు.
నిందితుడిని అరెస్ట్ చేసి, కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తానూర్ పోలీసులు తెలిపారు.

# పదవి విరమణ వేడుకకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



త్రై నెట్ న్యూస్‌ 30,ఆగస్టు 2026

బి.ఎస్.ఎన్.ఎల్ టి.టి తలారి వెంకటస్వామి పదవీ విరమణ వేడుక - హాజరై దంపతులను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణంలోని ఎం. వై.ఎస్ బాంక్వెట్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగిన పదవీ విరమణ వేడుకకు మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 1994 నుండి 2026 వరకు బి. ఎస్.ఎన్.ఎల్ శాఖలో టీ. టీ గా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన తలారి వెంకటస్వామి సన్మాన వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి. కౌసల్య- వెంకటస్వామి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. 32 ఏళ్ల పాటు బి.ఎస్.ఎన్.ఎల్ సంస్థకు ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పలుస రమేష్ గౌడ్, ప్రేమ నాథ్ రెడ్డి, శంకర్ గౌడ్, రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుంక్లిలో ఘనంగా అన్న బాహు సాఠే విగ్రహావిష్కరణ

**- గ్రామ అభివృద్ధికి రూ.80 లక్షల నిధులు.. బిజ్జూర్‌పెంచికల్‌పాడ్ వయా సుంక్లి బీటీ రోడ్డు, వంతెన నిర్మాణానికి హామీ: ఎమ్మెల్యే రామారావు పటేల్**

త్రై నెట్ న్యూస్‌ 30,ఆగస్టు 2026



భైంసా మండలం సుంక్లి గ్రామంలో సాహిత్య సామ్రాట్, సామాజిక ఉద్యమకారుడు అన్న బాహు సాఠే 106వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న బాహు సాఠే విగ్రహాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.
అన్న బాహు సాఠే విగ్రహాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి స్వయంగా విరాళంగా అందించి ఏర్పాటు చేయించడం విశేషంగా నిలిచింది. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన రచనలు, కవితల ద్వారా చైతన్యం కలిగించిన మహనీయుడి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. గ్రామ యువత, ప్రజలకు అన్న బాహు సాఠే ఆశయాలు, సామాజిక సమానత్వ సందేశం నిరంతరం గుర్తుండేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ముత్యం రెడ్డి చూపిన చొరవను నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ.. అన్న బాహు సాఠే తన రచనలు, కవితల ద్వారా బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. సామాజిక అసమానతలపై పోరాటానికి ఆయన రచనలు స్ఫూర్తినిచ్చాయని, అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అన్న బాహు సాఠే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
సుంక్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
సుంక్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.80 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో బిజ్జూర్ నుంచి పెంచికల్‌పాడ్ మీదుగా సుంక్లి వరకు బీటీ రోడ్డు, వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వానల్‌పాడ్ నుంచి వంజర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సుంక్లి గ్రామంలో దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.
గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ముధోల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి రెండున్నరేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వీవో భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, గోదాముల నిర్మాణాలకు మంజూరు చేయించినట్లు చెప్పారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.
అన్న బాహు సాఠే ఆశయాలను కొనసాగించాలి: సర్పంచ్
సుంక్లి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. అన్న బాహు సాఠే సమాజంలోని అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు, రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామంలో అన్న బాహు సాఠే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను స్మరించుకునే అవకాశం కలిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతారనే నమ్మకం ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వానల్‌పాడ్ సర్పంచ్ వినోద్, బిచ్చూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సుంక్లి సర్పంచ్ సత్యనారాయణ, ముధోల్ పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం, భైంసా మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, దేగాం సర్పంచ్ సిద్రం సుష్మారెడ్డి, సుంకటి పోషటి, మండల సీనియర్ ఎంఆర్‌పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్న బాహు సాఠే అభిమానులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టు దేవస్థానంలో ఆయనదే రాజ్యం..!ఈవో నుంచి అర్చకుడి వరకు.. అంతా తనచెప్పుచేతల్లోనే...!!

**- బదిలీలు.. సస్పెన్షన్లు.. పోస్టింగులు.. అన్నింటిపైనా తనదే పెత్తనమంటూ హుకుం..!నాపై ఎన్ని వార్తలు వచ్చినా జిల్లా కలెక్టర్ అధికారులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారులకు చెప్పిన.. పైరవీతో మేనేజ్ చేస్తా అంటూ ధీమా..? ఇక కొండగట్టు అంజన్నను కాపాడేది ఎవరు అని భక్తులు ప్రశ్నించుకుంటున్నారు?**

త్రై నెట్ న్యూస్‌ 30,ఆగస్టు 2026





జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఓ ఉప ప్రధాన అర్చకుడి ఆధిపత్య ధోరణిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ పరిపాలనలో అధికారుల కంటే తన మాటకే ప్రాధాన్యం ఉంటుందని,తనకు అనుకూలంగా లేని వారిని బదిలీ చేయించగలనని, అవసరమైతే సస్పెండ్ చేయించగలనని సదరు ఉప ప్రధాన అర్చకుడు అర్చకులు,ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో తనకు మెమోలు జారీ చేసిన అధికారులను సైతం తన పైరవీతో బదిలీ చేయించానని,తనపై వచ్చిన అభియోగాలను కూడా తనకు అనుకూలంగా వ్యవహరించిన అధికారుల ద్వారా తొలగించుకున్నానని ఆయన చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
క్రమశిక్షణ చెప్పిన సూపరింటెండెంట్‌నే బదిలీ...?
ఆలయంలో ఉద్యోగులు క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని,విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దంటూ సదరు ఉప ప్రధాన అర్చకుడికి సూచించిన ఓ టెంపుల్ సూపరింటెండెంట్ విషయంలోనూ ఇదే తరహా వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తన విధుల విషయంలో క్రమశిక్షణ పాటించాలని సూపరింటెండెంట్ సూచించడాన్ని సదరుఅర్చకుడుజీర్ణించుకోలేకపోయారని,అనంతరం తనకున్న పరిచయాలు,పైరవీ ఉపయోగించి ఆసూపరింటెండెంట్‌ను బదిలీ చేయించారనే ఆరోపణలు ఆలయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇది నిజమైతే ఆలయ పరిపాలనలో అధికారుల ఆదేశాలు, క్రమశిక్షణ కంటే వ్యక్తిగత ప్రభావానికే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలకు బలం చేకూరుతుందని పలువురు పేర్కొంటున్నారులి ఇటీవల జరిగిన అర్చకుల నియామక పరీక్షను ప్రస్తావిస్తూ,ఎవరికి ఎన్ని మార్కులు వచ్చినా తాను చెప్పిన వారికే ఉద్యోగాలు వచ్చేలా చేశానని చెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తనకు త్వరలో ప్రధాన అర్చకుడిగా ప్రమోషన్ వస్తే తన అధికారాలు మరింత పెరుగుతాయని,అప్పుడు తన మాట వినని వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.ఆలయంలో ఉద్యోగుల పోస్టింగులు, విధుల కేటాయింపుల్లో కూడా తనదే తుది నిర్ణయమన్న రీతిలో వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇక కమిషనర్‌కు సంబంధించిన బంధువులతో దురుసుగా వ్యవహరించిన ఘటనలో కూడా సదరు ఉప ప్రధాన అర్చకుడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ,ఆ వ్యవహారం కూడా చాకచక్యంగా తప్పించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
నా పై వార్తలు వస్తే ఏమవుతుంది..?
పత్రికల్లో ఎన్ని వార్తలు వచ్చినా అవి ఈరోజు న్యూస్,రేపటి వేస్ట్ పేపర్ అంటూ తాను అన్నింటినీ మేనేజ్ చేసుకోగలనని చెబుతున్నారనే ఆరోపణలు ఆలయ వర్గాల్లో మరింత కలకలం రేపుతున్నాయి. తనకుఅనుకూలంగావ్యవహరించనిఅధికారులు,సిబ్బందిపై చర్యలు తీసుకునేలా చేయగలనన్న ధీమాతో వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
సమగ్ర విచారణకు డిమాండ్.ఈ ఆరోపణలన్నింటిపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గుతేల్చాలని,ముఖ్యంగా ఉద్యోగులబదిలీలు,పోస్టింగులు,అర్చకులనియామకాలు,విధుల కేటాయింపుల్లో ఎవరి ప్రమేయం ఎంతవరకు ఉందో తేల్చాలని అర్చకులు,సిబ్బంది కోరుతున్నట్లు సమాచారం. ఆలయ పరిపాలనలో వ్యక్తిగతపెత్తనానికిఅడ్డుకట్టవేసి,అధికారులఆదేశాలు,క్రమశిక్షణకు ప్రాధాన్యం కల్పించాలని వారు కోరుతున్నట్లు తెలుస్తోంది.

# పొలం గట్టున ఆత్మీయ పలకరింపు. శ్రమజీవుల చెంతకు చేరిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

త్రై నెట్ న్యూస్‌ 30,ఆగస్టు 2026

మండుటెండను సైతం లెక్కచేయకుండా రోజంతా పొలంలో చెమటోడ్చి పనిచేసిన ఆ శ్రమజీవులకు.. ఆదివారం ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట శివారుల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. హంగూ ఆర్భాటాలకు దూరంగా, నేరుగా పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లారు.
మధ్యాహ్న భోజనానికి సిద్ధమవుతూ క్యారేజీలు విప్పుకుంటున్న ఆడబిడ్డల మధ్యకు ఆయన ఓ సొంత అన్నలా అడుగులు వేశారు. హోదాను పక్కన పెట్టి.. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీ ఇళ్లకు అందుతున్నాయా తల్లులారా? అంటూ ఆప్యాయంగా పలకరించారు. అధికారపు హంగులు, ఆర్భాటాలు లేకుండా.. వారితో ఆత్మీయత మాట్లాడారు.
భట్టి విక్రమార్కను తమ మధ్య చూసిన ఆ మహిళల ముఖాల్లో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం తమ జీవితాల్లో వచ్చిన



మార్పులను చెబుతూ వారు భావోద్వేగానికి లోనయ్యారు.
ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంతోనే ఇంట్లో సంతోషంగా అన్నం వండుకుని తింటున్నాం.. మా పిల్లపాపలు కడుపునిండా అదే అన్నం తింటున్నారు అని చెప్పినప్పుడు వారి మాటల్లో కనిపించిన తృప్తి.. సంక్షేమ పథకాల అసలైన అర్థాన్ని కళ్లముందు నిలిపింది.
కరెంటు బిల్లుల గురించి అడిగినప్పుడు.. మాకు రూపాయి బిల్లు కూడా రావడం లేదు సార్.. ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది అని వారు చెప్పిన మాటల్లో.. ఎన్నాళ్లుగానో మోస్తున్న ఆర్థిక భారాన్ని దించుకున్న నిశ్చింత స్పష్టంగా కనిపించింది.
ఇటీవల హైదరాబాద్‌కు కూలీ పనుల కోసం వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ఆ మహిళలు.. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందంగా చెప్పారు. ప్రయాణ ఛార్జీల కోసం ఖర్చయ్యే డబ్బు మిగలడం.. తమ కుటుంబ అవసరాలకు ఎంతో ఆసరాగా మారిందని కృతజ్ఞతతో తెలిపారు.
ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలు మా జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతున్నాయని శ్రమజీవులు ఆనందంగా చెప్పారు.
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ఉచితంగా పొందుతున్న ప్రతి పథకానికి మీ తరఫున ఆర్థిక శాఖ ఆయా శాఖలకు క్రమం తప్పకుండా నిధులు చెల్లిస్తోంది. ప్రజల అవసరాలను గుర్తించడం.. ఆ అవసరాలను తీర్చడం.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఈ ప్రజాప్రభుత్వం అసలైన బాధ్యతని చెప్పారు

# రైతు పొలాలకు నీరు.. మధిర అభివృద్ధికి భట్టి విక్రమార్క గారి బాట!

**- మహాదేవపురలో ఎత్తిపోతల పథకం నుంచి నీటి ఎత్తిపోతలు ప్రారంభం**
**- మధిర నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలను తీర్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి.**

త్రై నెట్ న్యూస్‌ 30,ఆగస్టు 2026





మధిర మండలం మహాదేవపుర గ్రామంలో వైరా ఏటిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలి నుంచి నీటిని ఎత్తిపోసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.
రైతుల పొలాలకు సాగునీరు అందించడం, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం భట్టి విక్రమార్క గారి అభివృద్ధి దృక్పథానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.
మధిర నియోజకవర్గంలో రహదారులు, సాగునీరు, డ్రైనేజీ, విద్య, తాగునీరు, మౌలిక వసతుల కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తూ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. రైతుల ముఖాల్లో చిరునవ్వు కనిపించాలనే లక్ష్యంతో సాగునీటి వనరులను అభివృద్ధి చేస్తున్న భట్టి విక్రమార్కకు రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో
మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదూరి శీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు పుతుంబాక హనుమంతరావు, ఆవుల కిరణ్, ఆవుల శీను వరదబోయిన వెంకటేశ్వర్లు, కంభంపల్లి శేషయ్య, వరదబోయిన కోటేశ్వరరావు వరదబోయిన మురళి, బట్ట రాజు బారిస వెంకయ్య కళ్యాణ్ మర్సకట్ల కొండ, బట్ట అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని ఈ నరసింహ క్షేత్రం ఎంతో ప్రత్యేకం

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

తెలంగాణలోని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కోట్ల నర్సింములపల్లెలో ప్రసిద్ధి చెందిన షోడశబాహు అష్టముఖ ఉగ్ర నరసింహ స్వామి ఆలయం ఉంది.

**ఆలయ ప్రత్యేకతలు:**

ఇక్కడ స్వామివారు 16 చేతులతో, పంచముఖాలతో ఉగ్ర నరసింహులుడిగా దర్శనమిస్తారు. ఈ క్షేత్రాన్ని హరిహర క్షేత్రంగా కూడా పిలుస్తారు. ప్రధాన ఆలయానికి ఎదురుగా ఉన్న సీతారాముల ఆలయంలో లక్ష్మణస్వామి ఆదిశేషుడి రూపంలో ఒకే రాతిపై చెక్కబడి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సంతానం, వివాహాది



విషయాలకు సంబంధించి ఈ క్షేత్రం ఎంతో ప్రాశస్త్యం పొందింది.

## హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్ల కలకలం.. నిందితుడి అరెస్ట్



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

హైదరాబాద్ శామీర్‌పేటలో పాన్‌షాప్ ముసుగులో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. బిహార్‌కు చెందిన బైద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకుని 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసుల హెచ్చరిక:**

యువత, చిన్నారులను లక్ష్యంగా చేసుకుని వీటిని విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న అతడి భార్య కోసం గాలిస్తున్నారు. పిల్లల ఆహార పదార్థాల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

### ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి:తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు శిడం జంగుదేవ్ పటేల్.

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి వెంటనే తొలగించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు శిడం జంగుదేవ్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సమగ్రంగా విచారణ జరిపేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎస్టీ జాబితాలో అనర్హులుగా ఉన్నవారిపై సమగ్ర పరిశీలన నిర్వహించి, అర్హత లేని వారిని గుర్తించాలని కోరారు.ఆదివాసులు ఇప్పటికే చాలా విధాలుగా నష్టపోయారనిఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక కమిషన్



ఏర్పాటు చేసి, సంబంధిత అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని శిడం జంగుదేవ్ పటేల్ విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగబద్ధమైన ఆదివాసీ హక్కులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎర్రుపాలెం రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మహిళ మృతదేహం.



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

తేదీ 29-08-2026 రోజున సాయంత్రం 04:48 గంటల సమయంలో ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ దగ్గర కేఎం నెంబర్ 544/5గూ-7 అప్ మెయిన్ లైన్ పక్కన ఒక గుర్తుతెలియని ఆడ మనిషి శవం గుర్తించ బడినది. పరిశీలించగా వయస్సు సుమారు 35 సంవత్సరములు గా ఉన్నది ఆమె దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు ఎత్తు 5 '5

ఆరెంజ్ పంజాబ్ డ్రెస్ మరియు గ్రీన్ లెగ్గిన్స్ ధరించి ఉన్నది .

మృతు రాలి పడి ఉన్న స్థితి ని బట్టి ఈమె ఏదో గుర్తుతెలియని రైలు బండి నుండి ప్రమాదవశాత్తు జారిపడి తగిలిన బలమైన గాయములు చేత మరణించినట్లు గా ఉన్నది.ఇట్టి కేసును శ్రీ ఖమ్మం ఎస్ఐ సిహెచ్. వెంకటేశ్వరరావు ఉత్తర్వు మేరకు మదిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. ఇట్టి శవమును ఖమ్మం శ్రీ అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్ రావు ద్వారా ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ కు పంపనైనది. ఈమె వివరాలు తెలిసినచో ఈ కింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 8712658589 9963641484

## నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పాటుపడుతున్న నాయకురాలు

### మెరుపు పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్న నాయకురాలిగా ఆత్రం సుగుణక్క ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు.

జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు, పేదలు, రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు.ఒకే రోజులో 500 కిలోమీటర్ల సుడిగాలి పర్యటనప్రజా కార్యక్రమాల్లో భాగంగా ఆత్రం సుగుణక్క ఒకే రోజులో జిల్లాలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. నార్నూర్ నుంచి ఆసిఫాబాద్, నార్నూర్ నుంచి జైనూర్, జైనూర్ నుంచి ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ నుంచి రెబ్బెన మారుమూల గూడాలో, ప్రాంతాల్లో వరుసగా పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.ఒకే రోజులో సుమారు 500 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలతో మమేకం కావడం ఆమె చురుకుదనానికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సమయం, దూరం అనే అంశాలను లెక్కచేయకుండా నిరంతరం పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటం ఆత్రం సుగుణక్క ప్రత్యేకతగా పలువురు అభిప్రాయపడుతున్నారు.



కష్టపడే నాయకత్వం అవసరంఆత్రం సుగుణక్క ప్రజల కోసం చేస్తున్న కృషిని పలువురు మేధావులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు అభినందించారు. జిల్లాలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పనిచేసే ఇలాంటి కష్టపడే మహిళా నాయకులు మరింత అవసరమని వారు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడటం, సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న ఆత్రం సుగుణక్కకు జిల్లాలో మంచి గుర్తింపు లభిస్తోందని పలువురు తెలిపారు.ప్రజల మధ్యే ఉండటం.. ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడటమే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆత్రం సుగుణక్కకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## పార్టీ నుంచి ఎమ్మెల్సీ మీర్జానుబహిష్కరించిన MIM

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

వివాదాస్పద వీడియోల వ్యవహారంలో ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌పై ఎంఐఎం పార్టీ వేటు వేసింది. ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తూ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. వెంటనే ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని ఆదేశించింది.



**ఆరోపణలు మరియు నేపథ్యం:**

అత్తాపూర్‌లో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడుతుండగా మీర్జా పట్టుబడ్డారని ఓల్డ్ సిటీ జర్నలిస్టు ఆరోపించారు. కొందరు యువకులు ఆయనను కొట్టి, వీడియోలు తీశారన్నారు. కాగా అవి డీప్ ఫేక్ వీడియోలని కూడా ప్రచారం జరుగుతోంది.

## ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో నీట్ పీజీ విద్యార్థిని ఆత్మహత్య



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

హైదరాబాద్‌లోనిఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఓ విద్యార్థిని యశ్విత విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. కర్నూలుకు చెందిన రామ్మోహన్‌రెడ్డి కుమార్తె యశ్విత గత ఆరు నెలలుగా హైదరాబాద్‌లో ఉంటూ నీట్ పీజీ పరీక్షలకు సిద్ధమవుతోంది.

పోలీసుల దర్యాప్తు:ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నీట్ పీజీ పరీక్షల ఒత్తిడే ఈ ఆత్మహత్యకు కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు.

## మధిర 9వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.




ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

మధిర: మధిర పట్టణంలోని 9వ వార్డులో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా వార్డుకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు ఈ కార్డు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

కార్యక్రమంలో వార్డు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, రేషన్ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జోడువగ్గుల బ్రిడ్జ్ నిర్మిచాలి రోడ్డు విస్తరణ చెయ్యాలి



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

భీమారం మండలంలోని జోడువాగుల వద్ద రోడ్డు విస్తరణతో పాటు బ్రిడ్జి నిర్మాణం కోసం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వంతో పోరాడి కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చారని స్థానిక నాయకులు ఈ రోజు జోడు వాగుల బ్రిడ్జి వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

అయితే నిధులు మంజూరైనప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రోడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించకపోవడంతో జోడువాగుల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వాహనదారులు, రైతులు, విద్యార్థులు, నిత్యం ప్రయాణించే ప్రజలు రహదారి పరిస్థితుల కారణంగా అవస్థలు పడుతున్నారు.

జోడువాగుల వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే మహారాష్ట్ర మరియు చత్తీస్గఢ్ భీమారం మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. రహదారి విస్తరణతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా తగ్గే అవకాశం ఉంది.

కాబట్టి మంజూరైన నిధులను సద్వినియోగం చేస్తూ, జోడువాగుల వద్ద రోడ్డు విస్తరణ మరియు బ్రిడ్జి నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

## సూర్యాపేట జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ.. ఇద్దరు మృతి



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

సూర్యాపేట జిల్లాలో రెండు వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసి, ఇద్దరి మృతికి కారణమైంది. ఈ విషాదకర ఘటన మేళ్లచెరువు మండలం ఎర్రగడ్డ తండాలో చోటుచేసుకుంది.

ఘటనకు అసలు కారణం:

ఇంటి పక్కన ఉన్న వేపచెట్టు విషయమై ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి వివాదం చెలరేగింది. ఈ చిన్నపాటి గొడవ కాస్తా తీవ్రరూపం దాల్చి, ఇరువర్గాలు పరస్పరం గొడ్డళ్లతో దాడులు చేసుకునే వరకు వెళ్ళింది. ఈ అకస్మాత్తు దాడిలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

పోలీసులపై దాడి / గాయాలు:క్షేత్రస్థాయిలో గొడవను ఆపడానికి, ఇరువర్గాలను చెదరగొట్టడానికి ప్రయత్నించిన మేళ్లచెరువు ఎస్సై నవీన్ కుమార్‌కు ఈ ఘర్షణలో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు మరియు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## రైతు పొలాలకు సాగునీరు మహాదేవపురలో ఎత్తిపోతల పథకం ప్రారంభం రైతుల్లో హర్షం.



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

మధిర అభివృద్ధికి భట్టి విక్రమార్క బాటమహాదేవపురలో ఎత్తిపోతల పథకం నుంచి నీటి ఎత్తిపోతలు ప్రారంభం

మధిర నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలను తీర్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి.

ఈ క్రమంలో మధిర మండలం మహాదేవపుర గ్రామంలో వైరా ఏటిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం నుంచి నీటిని ఎత్తిపోసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.

రైతుల పొలాలకు సాగునీరు అందించడం, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం భట్టి విక్రమార్క గారి అభివృద్ధి దృక్పథానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

మధిర నియోజకవర్గంలో రహదారులు, సాగునీరు, డ్రైనేజీ, విద్య, తాగునీరు, మౌలిక వసతుల కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తూ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. రైతుల ముఖాల్లో చిరునవ్వు కనిపించాలనే లక్ష్యంతో సాగునీటి వనరులను అభివృద్ధి చేస్తున్న భట్టి విక్రమార్క రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదూరి శీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్సకట్ల కొండ, బట్ట అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్, తాట్లవాయిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్, తాట్లవాయి గ్రామాల్లో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు.

అల్లిపూర్‌లో ఓరుగంటి రాజమ్మ-గంగారాం, చీటి మంగ-రవీందర్ రావు, తాట్లవాయిలో చిట్యాల కీర్తన-గంగాధర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయా కుటుంబాలను అభినందించి, నూతన గృహాల్లో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసాకు ప్రతీక అని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి కార్యకర్తలే బలం: ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా సేవలందించే కార్యకర్తలు కలిగి ఉండటమే బలమని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు ) పేర్కొన్నారు. ఐ. పోలవరం మండలం కొమరిగిరి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పెన్మెత్స సూర్య వర్మ తన ఇరవై సెంట్ల సొంతస్థలం లో సుమారు రూ.ఐదు లక్షలు వెచ్చించి నూతనంగా పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ విగ్రహం, పార్టీ పతాక స్థూపాలను ఏర్పాటు చేశారు. ఆదివారం వీటి ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులను, కార్యకర్తలును ఉద్దేశించి మాట్లాడారు.సూర్య వర్మ పార్టీ పై ఉన్న అభిమానాన్ని చాటుతూ సొంత నిదులతో గ్రామంలో కార్యాలయంఏర్పాటుచెయ్యడంఅభినందనీయమన్నారు. నియోజకవర్గ కేంద్రంలోను, మండల కేంద్రాలలోను పార్టీ కార్యాలయాలు ఉండటం రివాజని, అయితే నేడు సూర్య వర్మ స్ఫూర్తితో ప్రతీ గ్రామంలోను పార్టీ కార్యాలయం ఏర్పాటుకు స్ఫూర్తి నిచ్చిందన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న తరుణంలో గ్రామంలో పార్టీ లో ఉన్న కార్యకర్తలందరూ ఓ చోట చేరి ఐక్యతను చాటేందుకునేందుకు ఈ కార్యాలయాలు దొహదం చేస్తుందన్నారు.రాష్ట్రాభివృద్ధికి కూటమి పాలనలో చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న పాలనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని అందించడం ద్వారా బలమివ్వాలని కోరారు.. ఈ కార్యమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎస్సి కార్పోరేషన్ డైరెక్ట్ అశోక్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తాడి నరశింహరావు, మండల పార్టీ అద్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపికి కార్యకర్తలే బలం: ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు





ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా సేవలందించే కార్యకర్తలు కలిగి ఉండటమే బలమని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు ) పేర్కొన్నారు. ఐ. పోలవరం మండలం కొమరిగిరి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పెన్మెత్స సూర్య వర్మ తన ఇరవై సెంట్ల సొంతస్థలం లో సుమారు రూ.ఐదు లక్షలు వెచ్చించి నూతనంగా పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ విగ్రహం, పార్టీ పతాక స్థూపాలను ఏర్పాటు చేశారు. ఆదివారం వీటి ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన నాయకులను, కార్యకర్తలును ఉద్దేశించి మాట్లాడారు.సూర్య వర్మ పార్టీ పై ఉన్న అభిమానాన్ని చాటుతూ సొంత నిదులతో గ్రామంలో కార్యాలయంఏర్పాటుచెయ్యడంఅభినందనీయమన్నారు. నియోజకవర్గ కేంద్రంలోను, మండల కేంద్రాలలోను పార్టీ కార్యాలయాలు ఉండటం రివాజని, అయితే నేడు సూర్య వర్మ స్ఫూర్తితో ప్రతీ గ్రామంలోను పార్టీ కార్యాలయం ఏర్పాటుకు స్ఫూర్తి నిచ్చిందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న తరుణంలో గ్రామంలో పార్టీ లో ఉన్న కార్యకర్తలందరూ ఓ చోట చేరి ఐక్యతను చాటేందుకునేందుకు ఈ కార్యాలయాలు దొహదం చేస్తుందన్నారు.రాష్ట్రాభివృద్ధికి కూటమి పాలనలో చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న పాలనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని అందించడం ద్వారా బలమివ్వాలని కోరారు.. ఈ కార్యమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎస్సి కార్పోరేషన్ డైరెక్ట్ అశోక్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తాడి నరశింహరావు, మండల పార్టీ అద్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న కాకినాడ జిల్లా పోలీస్ అధికారులు

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన వివిధ కేసులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతి, దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలు, నిందితుల అరెస్టు, దొంగతనం కేసుల ఛేదన, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ తదితర అంశాలపై ఎస్పీ అధికారులతో సమీక్షించారు.

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నేరస్తులకు చట్టపరంగా శిక్షలు పడే విధంగా దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.అదేవిధంగా రౌడీషీటర్లు, పాత నేరస్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ , పెద్దాపురం డీఎస్పీ ఎబిజి తిలక్, ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ పెద్దాపురం నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక పలు అంశాలపై చర్చ






ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

కాకినాడ జిల్లా, పెద్దాపురం నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం ఆదివారం పెద్దాపురం బ్యాంక్ కాలనీ రోటరీ బ్లడ్ బ్యాంక్ హాల్ ఆవరణలో ఎస్.ఎల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర బాధ్యులు ఎండి అధికార్, ఎస్.కె మున్ని హాజరయ్యారు. పెద్దాపురం నియోజకవర్గ కార్యక్రమాలు జమా ఖర్చులపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా వాతాడ నవీన్ రాజ్ మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్ సంబంధించి పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఎవరు ఎటువంటి మనస్పర్ధలు పెట్టుకోకుండా గతంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ డివిజన్లో ఎంత బలంగా ఉండేదే మరల అదే విధంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలన్నారు. కరోనా తర్వాత అన్ని నియోజకవర్గాలలో కార్యకలాపాలు తగ్గించాలని మరల ఏపీడబ్ల్యూజేఎఫ్ కు కాకినాడ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో నూతన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సభకు హాజరైన సభ్యులందరూ మరొక్కసారి ఎస్ఎల్ రెడ్డి ని అధ్యక్షులుగా, సత్తిరాజు ప్రధాన కార్యదర్శిగా, అలమండ ప్రసాద్ ట్రెజరర్ గా, ఉపాధ్యక్షులుగా రామలక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీగా అశోక్, రాజేంద్ర ప్రసాద్, సభ్యులుగా పి మహేష్, దుర్గాప్రసాద్, ఎం మహేష్ లను ఎన్నుకున్నారు. ఇటీవల సభ్యుని మరణం పట్ల సభ్యులందరూ మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర, సత్య, పుర్రె త్రినాథ్, కాశీ విశ్వనాథ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుల పరిష్కారంతో పాటు ప్రజల ఫీడ్‌బ్యాక్‌కు ప్రాధాన్యం
## ప్రతి పీజీఆర్ఎస్ కేంద్రంలో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్

**ప్రజల అభిప్రాయాలతో సేవల నాణ్యత మరింత మెరుగుదల**
**కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్**

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు, వారికి అందుతున్న ప్రభుత్వ సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని పరిపాలనా వ్యవస్థను మరింత మెరుగుపర్చడమే లక్ష్యంగా పీజీఆర్ఎస్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు.

సోమవారం(ఆగస్టు31) జిల్లావ్యాప్తంగా పీజీఆర్ఎస్ (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించిప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు జిల్లాలోని అన్ని పీజీఆర్ఎస్ కేంద్రాల్లో PGRS Citizen Feedback QR Code ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

పీజీఆర్ఎస్ కేంద్రంలో సేవ పొందిన అనంతరం ప్రజలు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, తమకు



అందిన సేవలపై అభిప్రాయాలను తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్నిపెంపొందించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల తహసీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పీజీఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు




పీజీఆర్ఎస్ కేంద్రాలకు స్వయంగా రావడం సాధ్యం కాని ప్రజలు 1100 టోల్‌ఫ్రీ నంబర్, మీకోసం వెబ్‌సైట్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా 300కు పైగా పౌర సేవలను పొందే అవకాశం ఉందని వెల్లడించారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలను కూడా పాలనలో భాగస్వామ్యం చేయడం ద్వారా మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన ప్రజా సేవలను అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు.

## కాకినాడ జిల్లాలో నీట్ పీజీ పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు- భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన అడిషనల్ ఎస్పీ డా. మహంతి కిషోర్ కుమార్

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో నీట్ పీజీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు కాకినాడ జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది.కాకినాడ జిల్లాలోని మొత్తం ఐదు నీట్ పీజీ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పరీక్షల నిర్వహణకు సంబంధించిన భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నియంత్రణ, పరీక్షార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



తీసుకోవాల్సిన చర్యలపై కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డా. మహంతి కిషోర్ కుమార్ వివిధ పరీక్షా కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భద్రతా పరిస్థితులను పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా



జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని,పరీక్షార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాసమన్వయంతోపనిచేయాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కాకినాడ జిల్లా, తుని టౌన్ పోలీసుల సైకిల్ ర్యాలీ

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ.బి.జి. తిలక్ పర్యవేక్షణలో తుని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం కొండవారి పేట, అమ్మాజీపేట, సీతారాంపురం, నెహ్రూ నగర్ ప్రాంతాల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూసైకిల్‌ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు ఆయా ప్రాంతాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ,అనుమానాస్పదప్రాంతాలనుసందర్శించి , గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను వినియోగించే వ్యక్తులు, విక్రయించే వారి ఆచూకీకి సంబంధించి సమాచారాన్ని బలపరిచారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, ముఖ్యంగా యువతపై వాటి ప్రభావం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై ఆయా ప్రాంతాల ప్రజలకు



అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగావ్యవహరించాలని,డ్రగ్స్‌కు సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచిస్తూ ప్రజలతో మాట్లాడారు.మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలోప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని, గంజాయి



సమాచారం 1972 టోల్ ఫ్రీ నంబర్ కు లేదా స్థానిక పోలీసులకి తెలియజేయాలని కోరారూ.

## నిత్యం మురుగు ముంపు .. వర్షం వస్తే మురుగు జలాల చెరువు..
## 10 ఏళ్లుగా 8 మంది కమీషనర్లు మారినా లభించని మోక్షం..

**- కొత్త పేట బ్రిడ్జి క్రింది మార్గం బాగు పడేదెప్పుడు?**
**-ఆస్తిపన్ను ఆదాయం రూ.41.98 కోట్లు నుండి ఆదాయం రూ.76.30 కోట్లకు పెరిగినా కనిపించని పౌర సంక్షేమం..**
**దూసర్లపూడి రమణరాజు**

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

మురుగు నీరు పారించే మేజర్ డ్రైనేజీల నిర్మాణం లేకుండా కార్పొరేషన్ లో సోమవారం గ్రీవెన్స్, ప్రతి రోజూ మార్నింగ్ విజిట్స్, అధికార పార్టీ కార్యకర్తలతో నెలకు మూడు సమావేశాలు నిర్వహిస్తే నగరానికి జరిగే ప్రయోజనం ఏముందని పౌర సంక్షేమ సంఘం ప్రశ్నించింది. కొత్త పేట మార్కెట్ వద్ద బ్రిడ్జి దిగువ భాగం లో మురుగు పారక నిత్యం ముంపు కొనసాగుతున్న దుస్థితి 10 ఏళ్లుగా వుందన్నారు. వర్షాలు వస్తే చెరువు లా మారడం పరిపాటి గా వుందన్నారు. 10 ఏళ్లలో 8 మంది కమీషనర్లు మారినా ఇక్కడి సమస్య పరిష్కారం చేయ లేదన్నారు. బ్రిడ్జి దిగువన తగిన వెడల్పు లో లోతుగా రోడ్డు సెంటర్ డ్రైనేజీ



నిర్మాణం చేపట్టి రేచర్ల పేట రైల్వే గేటు వద్ద మేజర్ డ్రైనేజీ కి కలిపితే మురుగు ముంపు వుండదన్నారు. రేట్ పేయర్స్ నుండి ఒక ఇంటి ఆస్తిపన్ను 5 ఏళ్ల క్రిందట అర్ధ సంవత్సరం పన్ను రూ.10 వేలు వుంటే ఇప్పుడు రూ.22 వేలు చెల్లిస్తున్న దుస్థితి వుందన్నారు. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను ప్రతి ఏటా 15 శాతం పెరగడం రెండు సార్లు భూమి విలువ పెంచడం వలన ఇంటి పన్నులు వసూలు దారుణంగా 135 శాతం పెరిగిందన్నారు. కార్పొరేషన్ ఎవరి సొమ్ము తెచ్చి పౌర సౌకర్యాలు చేయాల్సిన అవసరం లేదని 5 ఏళ్ల క్రిందట కార్పొరేషన్ ఆస్తి పన్ను ఆదాయం అధికారిక ఆర్థిక నివేదికల ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.41.98 కోట్లు కాగా 2026-27 ఆదాయం రూ.76.30 కోట్లకు పెరిగిందన్నారు.

పౌర సౌకర్యాల కల్పనకు తగిన లేకుండా జేబు సొమ్ము చందంగా నిధుల దుర్వినియోగం జరుగుతున్నదన్నారు.

జి జి హెచ్ లోపాల అంతర్గత రోడ్లు నిర్మించడానికి కార్పొరేషన్ డబ్బులు తీసుకు వెళ్లే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

నగరంలో 40 శాతం వీధి కల్వర్టులు దిగబడిపోయి వున్నాయని వాటిని పునర్నిర్మాణం పనులు తొలుత గా చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే ఎమ్ పి రాజ్య సభ సభ్యులు ఎమ్మెల్సీలు మంత్రులు జిల్లా ఇంచార్జ్ మంత్రి, డిప్యూటీ సీఎం వంటి గౌరవ ప్రతినిధులు కొత్త పేట మార్కెట్ బ్రిడ్జి దిగువన మీటింగ్ పెడితే దుర్గంధం దుస్థితి తెలుస్తుందన్నారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ,ఆగస్టు ,31, 2026
www.trinetnews.com

## యువతకు 2 లక్షల ఆర్థిక సహాయం పై హర్షం వ్యక్తం చేసిన నవులూరి శివారెడ్డి

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కూటమి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం పట్ల అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కటాఫ్ డేట్ ముగిసినా అర్హులైన 18 ఏళ్ళు నిండిన యువతకు ఆర్థిక సాయం అందేలా సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం మంచి శుభ పరిణామం అని శివారెడ్డి అన్నారు. 169 కోట్లను ఆర్థిక సాయంగా అందించటం అనేది స్వాగతించాల్సిన విషయం అన్నారు. 2019 నుండి 2026 వరకూ18 సంవత్సరాలు నిండిన యువతకు కూడా 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించటం చారిత్రాత్మక నిర్ణయం అని శివారెడ్డి తెలిపారు.



నవులూరి శివారెడ్డి,అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

## చేనేత లకుకూటమి ప్రభుత్వం పెద్ద పీట్టఎమ్మెల్యే. పాశిం.



ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

కూటమి ప్రభుత్వం చేనేతలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్ అన్నారు. ఆయన గూడూరు పట్టణం లోని కూటమి ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న నేతన్న సేవలో పథకం కింద చేనేతలకు గూడూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు 80.75 లక్షల చెక్కును లబ్ధిదారులు లకు అందిజేసిన డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.

చేనేత కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది.ఒక్కొక్క చేనేత కార్మికునికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుంది.

వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంది.నియోజకవర్గంలో దాదాపుగా 323 మంది చేనేత కార్మికులు ఉంటే వారందరికీ చేనేత సహాయాన్ని అందిస్తుంది.

గతప్రభుత్వంపట్టించుకున్న పాపానికి పోలేదు.కూటమి ప్రభుత్వం50సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ అందిస్తుందని అన్నారు.కావున గత ప్రభుత్వం లాగ మాటలు చెప్పి వదిలేసే ప్రభుత్వం కాదు కూటమి ప్రభుత్వం చేతలలోచేసిచూపిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కమిషనర్. మల్లి కార్జున్, టీడీపీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా టిడిపియువ నాయకుడు జన్మదిన వేడుకలు.

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

రేబాల టిడిపి యువ నాయకులు పెనుమల్లి శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రేబాల గ్రామంలో తప్పెట్లు తాళాలు తో స్నేహితులు పార్టీ నాయకులు మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన టపాకాయలు యువతను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీకాంత్ అభిమానులు స్నేహితుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా స్నేహితులు అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నాకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న వారికి ఎల్లప్పుడూ తోడుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిసెట్టి హరినాథ్,కిషోర్,రేవంత్, షాకీర్ బాబు,ఫయాజ్, పోలం రెడ్డి రమేష్ రెడ్డి, అంకయ్య, నటరాజ, షాకీర్ బాబు, సుకుమార్.



## పంచాయతీ సిబ్బంది పై చర్యలు ఏవి? : స్థానిక ప్రజలు

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

స్థానిక మండలంలోని ఓ గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మరియు అసభ్యకర ప్రవర్తన పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో, సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి, వివరాలు కోరినప్పటికీ మండల స్థాయి అధికారులు మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసిన ప్రతిసారీ "మరో వారం, మరో రెండు రోజుల్లో చూస్తాం" అంటూ కాలయాపన చేస్తున్నారని, "శాశ్వత పంచాయతీ కార్యదర్శి వచ్చే వరకు ఆగాలి" అని సమాధానాలు ఇస్తున్నారని మండిపడుతున్నారు. అసలు పర్మనెంట్ అధికారి వచ్చినా ఈ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## నిజాయితీ చాటిన అన్నదాన సిబ్బంది

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

ద్వారకాతిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి వకుళామాత నిత్యాన్నదాన సత్రంలో సిబ్బంది నిజాయితీ మరోసారి చాటుకుంది. అన్నదాన సత్రంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగికి భోజనశాలలో పడిపోయిన సెల్‌ఫోన్ లభించింది. వెంటనే బాధ్యతాయుతంగా వ్యవహరించి ఫోన్ పోగొట్టుకున్న భక్తురాలిని గుర్తించి సురక్షితంగా అందజేశారు. సకాలంలో స్పందించిన సిబ్బందిని తోటి భక్తులు, స్థానికులు అభినందించారు



అన్నదాన సత్రంలో దొరికిన ఫోన్ ను భక్తురాలికి అందజేస్తున్న సిబ్బంది.

## వరుణ దేవుని కృపాకటాక్షాలు మెండుగా ప్రసరించాలి..!

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

వరుణ దేవుని కృపాకటాక్షాలు రైతాంగంపై మెండగా ప్రసరించాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. స్థానిక జమ్మలమడక రోడ్డులోని శ్రీ రామప్ప ఆలయంలో కొలువుదీరిన శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ చింతల రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్, ఫెర్టిసైడ్ మాచర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించినవరుణయాగం,ఘట్టాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్వామివారి విశేషపూజలునిర్వహించి,తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, కార్యదర్శిలు పులుసు లక్ష్మారెడ్డి, కొత్తా అమనాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మేడం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఉన్నం రామ చంద్రయ్య, గౌరవ అధ్యక్షులు పోలీ చిన సత్యనారాయణ, ఎస్. శివారెడ్డి, పోలిశెట్టి ఆంజనేయులు, కొత్తా శ్రీనివాసరావు, మారం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉచితంగా కార్పొరేట్ వైద్యం-నెల్లూరు ప్రజలకు చూపుల భాగ్యం

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

నెల్లూరు నగరంలోని 7వ డివిజన్, స్టోన్ హౌస్ పేట బివిఎస్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో నారాయణ నేత్ర జ్యోతి మరియు నారాయణ దంత సురక్ష ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.డాక్టర్ పొంగూరు నారాయణ సొంత నిధులతో, 3 కోట్ల విలువైన ఆధునిక పరికరాల మొబైల్ వ్యాన్ ద్వారా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలను ప్రజలకు అందిస్తున్నారు. ఈ క్యాంప్‌లో ఉచిత కంటి, దంత పరీక్షలతో పాటు విద్యార్థులకు కంటిదానంపైప్రత్యేక అవగాహన కల్పించారు.ప్రజల వర్కింగ్ అవర్స్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ కంటి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సుధా, డివిజన్ కార్పొరేటర్ మల్యాద్రి తెలిపారు. పట్టణ,




గ్రామీణ ప్రాంతాలతో పాటు పాఠశాలల్లోనూ సీనియర్ డాక్టర్లతో ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారని. ఇప్పటివరకు 12,200 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు పూర్తి చేసి, పరీక్షించిన 2 రోజుల్లోనే 6,900 మందికి పైగా ఉచితంగా నాణ్యమైన కంటి అద్దాలు పంపిణీ చేశారన్నారు. అలాగే 250 మందికి పైగా ఉచితంగా క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా లభిస్తున్న ఈ కార్పొరేట్ వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో భాగంగా బి వి ఎస్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు, యువతకు కంటిదానం విశిష్టతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని, అంధత్వాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్లు సూచించారు. అలాగే డయాబెటిక్ రెటినోపతి, గ్లాకోమా వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణపై స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంశేఖర్ రెడ్డి, కిన్నెర సాగర్, స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి ఆర్ జె ఎస్ ) నిర్వహణ

**మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**
**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి ఆర్ జి ఎస్)ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం గవర్నమెంట్ ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ (సిటిజన్ ఫీడ్బ్యాక్ కోడ్ ) కోడ్ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు.

కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది.

అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆధార్ అనుసంధానం కోసం విద్యార్థులు ఎదురుచూపులు..

## ఆధార్ కేంద్రం పేరుతో విద్యార్థులు పడిగాపులు....

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

మండల కేంద్రమైన నిజవళ్ళి సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రం పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులు, కొత్తగా నమోదు, మొబైల్ నంబర్ అనుసంధానం వంటి అత్యవసర పనుల కోసం సచివాలయానికి వస్తున్న ప్రజలకు నిరాశే ఎదురవుతోందని వాపోతున్నారు.ఆధార్ సేవల కోసం సచివాలయానికి వచ్చినప్పుడు కేంద్రం పనిచేయడంలేదని సిబ్బంది సమాధానం ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆధార్ నమోదు పరికరాన్ని రిపేర్‌కు పంపించామని చెబుతూ రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు పరికరాన్ని అందుబాటులోకి తీసుకురాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి ఆధార్ సేవల కోసం సచివాలయానికి వచ్చే ప్రజలు కేంద్రం మూతపడి ఉండటంతో సమయం, డబ్బు వృథా చేసుకుని తిరిగి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, అత్యవసరంగా ఆధార్ మార్పులు చేసుకోవాల్సినవారుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.ఒక విద్యార్థి డిగ్రీ బీకామ్ చదువు కొంటున్న జి, ఆనంద్ నే విద్యార్థి కి ఆధార్ తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేయమని నిజవళ్ళి సచివాలయం కు వెళ్లిన చో

రిపేర్ పేరుతో ప్రజలను రోజుల తరబడి తిప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆధార్ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ సేవలు, విద్యా సంబంధిత పనులు, ఇతర అవసరాలకు ఆధార్‌పై ఆధారపడే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ నమోదు పరికరంలో ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించి, కేంద్రాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు అత్యవసరమైన ఆధార్ సేవలు నిరంతరాయంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇకపై రిపేర్ పేరుతో కాలయాపన చేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయాలని కోరుతున్నారు.పంచాయతీ కార్యదర్శి , సచివాలయ సిబ్బందిని వివరణ కోరగా మిషన్ రిపేరి కి పంపించాము. ఇక రెండు రోజులలో మిషన్ రెడీ కాగానే మీకు ఫోన్ ద్వారా సంప్రదిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## వాడవాడలా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు శుభపరిణామం

## 3 ప్రాంతాల్లో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు







ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

అత్యంత వైభవంగా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను నిర్వహించడం శుభపరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆదివారం భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులో జాలర్ల సొసైటీ సంఘం ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని , రెస్ట్ హౌస్ రోడ్డులో రామాయలయం వద్ద తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 60వ జాతర మహోత్సవాన్ని, లలిత దేవి అమ్మవారి దేవాలయం వద్ద శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 3వ జాతర మహోత్సవాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం సాంప్రదాయ బద్దంగా బాణసంచా కాల్పులతో శక్తి వేషధారణలతో అమ్మవారి జాతర మహోత్సవం జరిగాయి. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## దుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలు

## పల్లవి సుధీర్స్ మెడికేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు మన భీమవరం పట్టణంలోని అందుబాటులోకి వచ్చేశాయని, అత్యాధునిక వైద్య సదుపాయాలు మెరుగైన వైద్యులతో అందిస్తున్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులో ఆదివారం పల్లవి సుధీర్స్ మెడికేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. మన భీమవరం పట్టణం రోజురోజుకు ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలను అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. పల్లవి సుధీర్స్ మెడికేర్ హాస్పిటల్ డా నడింపల్లి సుదీర్ వర్మ, డా పల్లవి జంపన మాట్లాడుతూ అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, 24 గంటల ఎమర్జెన్సీ సేవలు, ఐయుఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ, జనరల్ సర్జరీ మరెన్నో వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని వైద్యులు, పట్టణ ప్రముఖులు,ం కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొనారు.







## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి జన సైనికులకు ఎమ్మెల్యే నాయకర్ పిలుపు

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026



సెప్టెంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొగల్తూరు, నరసాపురం పర్యటనను పురస్కరించుకుని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీరమహిళలు, మహిళా కార్యకర్తలతో ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సంక్షేమం, సాధికారతే కూటమి ప్రభుత్వ ప్రధానలక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు అండగా నిలిచే తల్లికి వందనం, దీపం2 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మహిళా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నరసాపురం పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు ప్రతి మహిళా కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని బొమ్మిడి నాయకర్ దిశానిర్దేశం చేశారు.

## మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటనకు షెడ్యూల్ వివరాలు ..!

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు 31.8.2026 అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు వెల్దుర్తి మండలం, పర్లపాయి తండాలో 32 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించినసచివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు కారంపూడి మండలం, ఒప్పిచర్ల పవర్ ప్లాంట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేస్తున్న రమేష్ క్రాకర్స్ షాపు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఇక మధ్యాహ్నం 12 గంటలకు కారంపూడి మండలం, చిన్నగార్లపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 59 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఆదనపు తరగతి గదులు, మరుగు దొడ్ల ప్రారంభోత్సవంలోపాల్గొంటారు. అనంతరంమధ్యాహ్నం12:30నిమిషాలకుకారంపూడిమండలం, ఎదకొదమగండ్ల శివారు కాకానివారిపాలెం వద్ద రూ.36 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



ప్రారంభిస్తారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## వెలిగొండ ప్రాజెక్ట్ నీటి విడుదల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.



నీటి విడుదల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



నీటి విడుదలకు సిద్ధంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు గేట్లు.

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

ప్రకాశం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల ప్రజల చిరకాల స్వప్నమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా వెలిగొండ ప్రాజెక్ట్ నుండి నల్లమలసాగర్ రిజర్వాయర్‌కు నీటి విడుదల కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ నేపథ్యంలో ఆదివారమే ప్రాజెక్ట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఒంగోలు, నెల్లూరు జిల్లాల జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకట రాజు ప్రభుత్వ ఉన్నత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన భద్రత, ప్రొటోకాల్ మరియు నీటి విడుదల ఏర్పాట్లను ఆయన అడుగడుగునా సమీక్షించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ...వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభంతో ఈ ప్రాంతంలోని మెట్ట భూములకు సాగునీరు అందడమే కాకుండా, తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవతో ప్రాజెక్ట్ పనులు వేగవంతమై తుది దశకు చేరుకున్నాయని, ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల ప్రతీ కష్టంలోనూ అండగా టీడీపీ..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

టీడీపీ కార్యకర్తల ప్రతీ కష్టంలోనూ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెంది, టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా నగదు చెక్కులను ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రెంటచింతల మండల కేంద్రానికి చెందిన పోలిశెట్టి వెంకటేశ్వర్లు, దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన ఆరికట్ల వెంకట్రామయ్య లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా సభ్యత్వ నమోదు ప్రమాద బీమా ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్ష చొప్పున నగదు చెక్కులను ఆయన అందజేశారు. కష్టకాలంలో మాకు అండగా నిలుస్తున్న పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, జూలకంటి లకు ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుమంత్ రెడ్డి, యాగంటి నరేష్, రామకృష్ణ, వడ్లవెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్ లో తప్పులు అందరికీ నోటీసులు

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

కారేముంగి గ్రామపంచాయతీలో సర్ ఫామ్ నింపి ఇచ్చిన వారిలో చాలామందికి చిన్న చిన్న పొరపాటులు ఉండడం వల్ల వారికి తిరిగి నోటీసులు పంపించడం జరిగింది. ఇట్టి నోటీసులకు ఓటర్లు తమ పేరును సరి చేసుకోవడానికి కావలసిన సరైన పత్రాలు జనన ధ్రువీకరణ పత్రము, ఎస్ ఎస్ సి మెమో, కుల ధ్రువీకరణ పత్రము, నివాసా దృవీకరణ పత్రము, ఇంటి కేటాయింపు పత్రము ఇట్టి పత్రాలను సంబంధిత బి ఎల్ ఓ లకు అందించాలని కోరారు. పత్రాలు సమర్పించవలసిన చివరి తేదీ సెప్టెంబర్ 3 తేదీ కావున అందరూ త్వరగా తమ పత్రాలను సంబంధిత అధికారులకు ఇవ్వాల్సిందిగా బి ఎల్ ఓ మరియు గ్రామ పెద్దలు అనిల్ పాటిల్ తెలిపారు.



## 1,000 రోజుల కాంగ్రెస్ పాలన.. హామీలు ఎక్కడ? అమలు ఎక్కడ?

## ఎన్నికల హామీలపై ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి: సామ మహేందర్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

ఎన్నికలసమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మహేందర్ రెడ్డి విమర్శించారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు భరోసా కల్పించిన ప్రభుత్వం, ఇప్పుడు 1,000 రోజుల పాలన పూర్తయిన నేపథ్యంలో వాటిలో ఎన్ని హామీలు అమలు చేశారో ప్రజలకు స్పష్టమైన లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**హామీలు ఎక్కడ? అమలు ఎక్కడ?**

ప్రజలకు దక్కిన ప్రయోజనం ఎంత? అనే



అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సామ మహేందర్ రెడ్డి ప్రశ్నించారు.రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, పేదలు సహా వివిధ వర్గాల ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ఎన్నికల హామీలు కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. **"మాటలు చెప్పడం కాదు..** ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ప్రజల ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని సామ మహేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనపై గొప్పలు చెప్పుకునే ముందు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చింది, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, వాటి అమలుకు ఎంత నిధులు కేటాయించింది అనే వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. 1,000 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలే తీర్పు చెప్పాలని, హామీల అమలుపై ప్రజల్లో ఉన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని సామ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## అనాథ శరణాలయంలో చిన్నారుల నడుమ జాన్విక జన్మదిన వేడుకలు

- నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీఘనంగా అన్నదానం
- ప్రత్యేక ఆకర్షణగా చిన్నారి జాన్విక మ్యాజిక్ షో

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

జగదీష్ నగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాచపాలెం రఘు-విజయ దంపతుల మనవరాలు, దువ్వూరి వెంకట నారాయణ-రష్మీ వెంకట్ ల ముద్దుల తనయ చిరంజీవి దువ్వూరి జాన్విక 6వ జన్మదిన వేడుకలు ఆదివారం ఏసి నగర్‌లోని గీతామయి అనాథ బాలల ఆశ్రమంలో అత్యంత వేడుకగా జరిగాయి ఆర్భాటాలకు దూరంగా, సమాజ సేవే ధ్యేయంగా అనాథ చిన్నారుల మధ్య ఈ వేడుకలను నిర్వహించడం పట్ల స్థానికులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.
ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా విచ్చేసిన నెల్లూరు



నగర మేయర్ శ్రీమతి దేవరకొండ సుజాత గారు చేతుల మీదుగా ఆశ్రమ విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రి మరియు మిఠాయిలు పంపిణీ చేసి వారి చదువుకు తమ వంతు ప్రోత్సాహాన్ని అందించారు. తదనంతరం మేయర్ చేతుల మీదుగానే పెద్ద మామిడి మొక్కలను ఆశ్రమం కు అందజేశారు
తదుపరి ఈ వేడుకల్లో చిన్నారి జాన్విక స్వయంగా ప్రదర్శించిన మ్యాజిక్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఆశ్రమ చిన్నారులను ఎంతగానో అలరించడమే కాకుండా వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అనంతరం జాన్విక చేతుల మీదుగానే ఆశ్రమ పిల్లలందరికీ కడుపారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, వారితో కలిసి సమయం గడిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరవరాయప్ప, మురళి మోహన్ రాజు, ఎ. జయరాములు, సుగుణ, దుర్గంపాటి పద్మజ, అరుణ, అరవ ప్రవీణ్ కుమార్, మహమ్మద్ నగ్మ సోనా , కృష్ణ, శీనయ్య గీతామయి బాల భవన్ ఫౌండర్ తమ్మినేని పాండు తదితరులు హాజరై చిన్నారి జాన్వికను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు విశేషంగా పాల్గొని విజయవంతం చేశారు.

## అమ్మవారి సేవ పూర్వజన్మ సుకృతం : మంత్రి నారాయణ

- **నవాబుపేట మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగూరు నారాయణ దంపతులు**
- **1.01 కోట్లతో నవాబుపేట మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణం**
- **నవాబుపేటలో ఆధ్యాత్మిక సందడి..రాఖీలు కట్టిన మహిళలకు తీపి తినిపించిన మంత్రి నారాయణ**

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

నెల్లూరు నవాబుపేటలోని అత్యంత ప్రాచీనమైన బలిజ వారి శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరగగా, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తన సతీమణి రమాదేవితో కలసి పాల్గొని వాస్తు పూజ, అమ్మవారి హోమం నిర్వహించారు. పూర్ణకుంభంతో స్వాగతం అందుకున్న మంత్రి దంపతులు శంకుస్థాపన చేసిన అనంతరంమంత్రినారాయణమాట్లాడరు..అమ్మవారి సేవ చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, 2019లోనే ఆలయ స్థల సేకరణ కోసం 23 అంకణాల స్థలానికి 28 లక్షలు అందించామని, ప్రస్తుతం దాతల సాయంతో 1.01 కోట్లఅంచనావ్యయంతోఆలయాన్నిపునర్నిర్మిస్తున్నా



మనివెల్లడిస్తూ, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి పురపాలక శాఖ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణానికి దేవస్థాన కమిటీ, బలిజసంక్షేమనాయకులు,దాతలకుఅభినందనలుతెలిపినమంత్రి,భక్తులందరూఈనిర్మాణంలోభాగస్వావులుకావాలనిపిలుపునిచ్చారు. ఈసందర్భంగా డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక మహిళలు రాఖీలు కట్టగా ఆయన వారికి స్వీట్లు తినిపించి ఆప్యాయత చాటుకోగా, కార్యక్రమం అనంతరం



డాక్టర్ పోకల రవి (5 లక్షలు), పప్పు నారాయణ (2 లక్షలు), సుబ్రహ్మణ్యం ( 1 లక్ష), రంగయ్య నాయుడు ( 25 వేలు) ముందుకు వచ్చి మొత్తం 8.25లక్షలనగదువిరాళాలనుమంత్రినారాయణకు అందజేశారు.
ఈపవిత్ర కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగరాధ్యక్షుడు మామిడాల మధు, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయాభివృద్ధికి శ్రీవాణి నిధులు..!

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

కూటమి ప్రభుత్వం నేతృత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన రూ. 40 లక్షల నిధులతో వెల్దుర్తి మండల పరిధిలోని బోదిలవీడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి అడుగులు పడ్డాయి. ఆదివారం ఆలయ ప్రాంగణంలో చేపనున్న పలు అభివృద్ధి పనులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. గర్భాలయాని ఇరువైపు ఏర్పాటు చేసిన ముఖ శిలాతోరణాలకు ప్రత్యేక





పూజలు నిర్వహించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతనను సంస్థాపన చేయడం ద్వారానే శాంతి నెలకొంటుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి, మందలపు రామకృష్ణ, సాధనాల వెంకయ్య, ధర్మవరపు శ్రీనివాసరావు, గుండు కృష్ణమూర్తి, అడుసుమల్లి వీరయ్య,పుట్టా వెంకటేశ్వర్లు, బాణావత్ వెంకటేశ్వర్లు, పెద బాలు, కొండా నాయక్, చిన బాలు తదితరులు పాల్గొన్నారు.

## కలకోటలో నూతన విద్యుత్ కార్యాలయం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ట్రై నెట్ న్యూస్। 30,ఆగస్టు 2026

మండలంలోని కలకోట గ్రామంలో టీజీఎన్‌పీడీసీఎల్ సెక్షన్ నూతన విద్యుత్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ వరంగల్ ఈ శ్రీనివాసచారి ఎస్సీ ఖమ్మం, బి శ్రీనివాసరావు డి ఈ ఆఫ్ మధిర, వై ఈ ఆనంద్ కుమార్ ఏ డి ఈ బోనకల్, చీఫ్ ఇంజనీర్ బి అశోక్, గ్రామ సర్పంచ్ అనిత, జి మోహన్ ఏ ఈ కలకోట, టి మనోహర్ బోనకల్ ఏఈ, జి నరసింహారెడ్డి ఎల్ ఐ కలకోట, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం ,ఆగస్టు ,31, 2026

www.trinetnews.com

# పారంపర్య వైద్యుల రాష్ట్ర మహాసభలు

- **పివిఎంఎస్ రాష్ట్ర మహాసభలు**
- **భద్రాచలంలో సెప్టెంబర్ 8, 9, 10**

ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026



పారంపర్య వైద్య మహా సంఘం (పి.వి.ఎం.ఎస్) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర సలహాదారు మొక్కల వెంకటయ్య, ఉపాధ్యక్షులు వైద్య రామంచి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వైద్య సుగుణారావులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎస్సీబీ నగర్ లోనే మొక్కల వెంకటయ్య ప్లాంటేషన్ లో ఏర్పాటు చేసిన, జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భారతీయసనాతనసాంప్రదాయవైద్యంలోని మెలకువలను, మూలాలను, విజ్ఞాన వంతుల అనుభవాలను ఇతరులకు నేర్పించే నిరంతర వైద్య విజ్ఞాన సదస్సులో భాగంగా ఈ మహాసభలను జరుపుతున్నామని వెల్లడించారు.

సీతారాముల సన్నిధి భద్రాచలంలో సెప్టెంబర్ 8, 9, 10, తేదీలలో మంగళవారం నుండి గురువారం వరకు జరిగే ఈ మహాసభలకు 400 మంది వైద్యులు పాల్గొంటారని తెలిపారు.

'భక్త మార్కండేయ పద్మశాలి భవన్లో, జరగనున్న ఈ సభలకు ముఖ్య అతిథులుగా శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎంపీ (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైద్య శ్రీ జమాల్ ఖాన్, సంగం రాష్ట్ర అధ్యక్షులు వైద్య దొంత యాత్రి మహా ఋషి, ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కోశాధికారులు టి. దుర్గారాణి, వి. అరుణ లతో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, హరిత దీక్షకురాలు చిన్నారి నైనిక రజువ, సభ్యులు వైద్య వి. నరసింహారావు, ఎండి ముస్తఫా, శంకర్ బంగారి, రాయి లక్ష్మి, దశరథ్ రజువ, శోభారాణి లు పాల్గొన్నారు

# సుజాతనగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు



- **కార్పొరేటర్ దంపతుల నివాసం నుంచి ప్రారంభమైన బోనం ఊరేగింపు**
- **మేళతాళాల నడుమ అమ్మవారికి బోనం సమర్పణ**

ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్‌లో బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం 21వ డివిజన్ పరిధిలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ దంపతులు చింతలపూడి శ్రావణి సాయి కుమార్ నివాసం నుంచి స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనం ఊరేగింపును ప్రారంభించారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను తలపై పెట్టుకుని మేళతాళాల నడుమ ఉత్సాహంగా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేళతాళాలు, డప్పుల చప్పుళ్లు, భక్తిగీతాలతో ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ బోనాల పండుగ కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా ఈ ప్రాంత ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా వేడుకల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రాంత ప్రజల ఐక్యతను చాటిచెప్పామని తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తమ ప్రాంతంలో ప్రతి పండుగను ప్రజలందరితో కలిసి ఆనందంగా నిర్వహించడం ద్వారా సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని శ్రావణి పేర్కొన్నారు.

## కోదుమూరులో సీసీ రోడ్లకు శంకుస్థాపన..
## మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026



ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకుఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులనుమెరుగుపరచి, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

# కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీఎన్నిక





ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026

కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల విజ్ఞాన్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నూతన కమిటీని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గైని గజానంద్. ఉపాధ్యక్షులుగా, ఎం ఏ సమీర్. కోశాధికారిగా ,గైని శంకర్. ప్రధాన కార్యదర్శిగా, వడ్డే నర్సింలు. సహాయ కార్యదర్శిగా, సింహాద్రి. గౌరవ అధ్యక్షులుగా, ఎన్ శ్రీనివాసరావు. ఈ సందర్భంగా గైని గజానందు అధ్యక్షుడు మాట్లాడుతూ విజ్ఞాన్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ తరఫునుండి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇకనుండి అసోసియేషన్కు కట్టుబడి ఉంటూ అభివృద్ధి పాటు పడతానని ఆయన వివరించారు అసోసియేన్ కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అందరి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధి పనులా.. ప్రజలకు నరకయాతనా?

ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026



స్వర్ణ బార్ పక్కన రహదారి దుస్థితిపై మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, బీఆర్ఎస్ నేత ఆళ్ల నాగబాబు ఆగ్రహం
అండర్‌డ్రైనేజీ పనులు రెండేళ్లుగా కొనసాగుతున్నా పూర్తి కాలేదని ఆరోపణ.. వెంటనే రహదారుల పునరుద్ధరణకు డిమాండ్

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల పేరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆళ్ల నాగబాబు ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారి అధ్వానంగా మారిందని, అండర్‌డ్రైనేజీ, ఇతర నిర్మాణ పనుల కోసం రహదారులను తవ్వి సక్రమంగా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని తెలిపారు.

వారు స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారి పరిస్థితిని పరిశీలించి, అక్కడి దుస్థితికి సంబంధించిన ఫొటోలను మీడియాకు విడుదల చేశారు.

రెండేళ్లుగా అండర్‌డ్రైనేజీ పనులు.. ఎప్పుడు పూర్తవుతాయి?

అండర్‌డ్రైనేజీపనులురెండేళగాకొనసాగుతున్నప్పటికీఇప్పటికీపూర్తికాకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఎప్పుడు పూర్తవుతాయి? ప్రజలకు ఈ కష్టాల నుంచి ఎప్పుడు విముక్తి కల్పిస్తారని ప్రశ్నించారు. 2వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్థానిక కౌన్సిలర్ బనావత్ రమణ నాయక్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కౌన్సిలర్ రమణ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ శామ్యూల్ ప్రజల సమస్యలపై తక్షణమేస్పందించాలని డిమాండ్ చేశారు.

ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

తవ్విన రహదారుల వద్ద సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల కారణంగా ఎవరైనా కిందపడి గాయపడినా, దురదృష్టవశాత్తు ప్రాణనష్టం జరిగినా అందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు.

ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల వద్ద వెంటనే హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేసి, తవ్విన ప్రాంతాలను సురక్షితంగా ఉంచాలని కోరారు.

పనులు పూర్తయ్యే వరకు పన్నుల వసూళ్లపై పునరాలోచించాలి

అండర్‌డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ కరెంట్ పనులు పూర్తయ్యే వరకు మున్సిపాలిటీలో హౌస్ ట్యాక్స్, వాటర్‌ట్యాక్స్‌వసూళ్లపైప్రభుత్వంపునరాలోచించాలనివారు డిమాండ్‌చేశారు.ప్రజలకుకనీసమౌలికసదుపాయాలుకల్పించకుండాపన్నులుమాత్రంఎలావసూలుచేస్తారని ప్రశ్నించారు.

భట్టి అభివృద్ధి చేస్తారని నమ్మితే.. మధిర ఇలా అవుతుందని అనుకోలేదు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరను అభివృద్ధి చేస్తారని ప్రజలు ఎంతోఆశగాఎదురుచూస్తున్నారని, అయితే అభివృద్ధి పనుల పేరుతో ప్రజలు ఇంతకాలం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని వారు అన్నారు.

పనుల్లో జరుగుతున్న జాప్యం, నాణ్యత, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

స్పందించకపోతే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆళ్ల నాగబాబు తెలిపారు.

ప్రధాన డిమాండ్లు


- 2వ వార్డులో స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారిని వెంటనే పునరుద్ధరించాలి.
- రెండేళ్లుగా కొనసాగుతున్న అండర్‌డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.
- తవ్విన రహదారుల వద్ద ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి.
- అండర్‌గ్రౌండ్ కరెంట్ పనులను పూర్తి చేయాలి.
- పనుల్లో జరుగుతున్న జాప్యంపై సమీక్ష నిర్వహించి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.
- ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
–బాధ్యతనిర్వర్తించడంలోవిఫలమైన ప్రజాప్రతినిధులు,అధికారులు బాధ్యత వహించాలి.

మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, ఆళ్ల నాగబాబు
9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ క్వార్టర్స్

- **దర్జాగా ఏసీలు బిగించుకున్న కబ్జాదారులు**
- **మద్యం బెల్ట్ షాపుల నిర్వహణ**
- **నిరుపయోగంగా ఓల్డ్ పోలీస్, ఐటీడీఏ క్వార్టర్స్ - వ్యాపార, ఆవాసాలుగా మార్చుకున్న వైనం**
- **కబ్జాపై నిర్లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు**
- **కబ్జాదారులను ఖాళీ చేయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికుల ముక్తకంఠ డిమాండ్**

ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026




దమ్మపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్తుల అక్రమ కబ్జా యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగుల కోసం గతంలో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఓల్డ్ పోలీస్ క్వార్టర్స్, ఐటీడీఏ క్వార్టర్స్ ప్రస్తుతం పూర్తిగా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఈ క్వార్టర్స్ ఆర్థికంగా బలవంతులైన కొందరి ఆక్రమణలోనే కొనసాగుతుండటం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

**వ్యాపార,ఆవాసాలుగామార్చుకున్నకబ్జాదారులు:**అత్యంత విచిత్రం ఏమిటంటే, ఈ క్వార్టర్స్ ను కబ్జా చేసిన వారు వాటిని కేవలం నివాసంగా మాత్రమే కాకుండా, వ్యాపార అవాసాలుగా కూడా మార్చుకున్నారు. కొందరు క్వార్టర్స్ లో దుకాణాలు, గోడౌన్లుగా వాడుకుంటుండగా, మరికొందరు అద్దెలకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలోనే మద్యం బెల్ట్ షాపులు కూడా నిర్వహిస్తున్నారు. ఇంకా విస్తుగొలిపే విషయం ఏమిటంటే, ప్రభుత్వ క్వార్టర్స్ కే తమ సొంత ఇల్లులా భావించి ఏసీలను సైతం బిగించుకుని దర్జాగా జీవిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిలో ఏసీలు బిగించుకునే స్థోమత ఉన్నవారు, సొంతంగా ఇల్లు కట్టుకోలేరా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


**కబ్జాపై నిర్లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు:**పదుల సంఖ్యలో ఉన్న ఈ క్వార్టర్స్ కబ్జాకు గురవుతుంటే, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మాత్రం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటివరకు ఒక్కరిని కూడా ఖాళీ చేయించకపోవడం, కనీసం నోటీసులు కూడా ఇవ్వకపోవడం వెనుక ఆర్థిక, రాజకీయ అండదండలుఉన్నాయనేఅనుమానాలువ్యక్తమవుతున్నాయి. కబ్జాదారులకు అధికార, అనధికార ఆశీస్సులు ఉండబట్టే ఇంత ధైర్యంగా ప్రభుత్వ క్వార్టర్స్ ను ఆక్రమించుకున్నారని ప్రజలు భావిస్తున్నారు.

**స్థానికుల ముక్తకంఠ డిమాండ్:**పదుల సంఖ్యలో నిరుపయోగంగా ఉన్న ఈ క్వార్టర్స్ నుండి వెంటనే కబ్జాదారులను ఖాళీ చేయించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న క్వార్టర్స్ ను మరమ్మతులు చేసి, ప్రజలందరికీ ఉపయోగపడే పనులకు సద్వినియోగం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, జిల్లా ఎస్పీ ఈ విషయంపై సీరియస్ గా దృష్టి సారించి, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జననాడి న్యూస్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓడినా వెన్నుచూపని కలియుగ 'ఇంద్రుడు' - దమ్మపేట గడ్డపై చెరగని ముద్ర

- **అధికార పార్టీకి దీటుగా ప్రజా సమస్యలపై పోరాటం - ప్రజల్లోనే మమేకమైన నాయకుడు**
- **అధికారులతో సన్నిహిత సంబంధాలు - అగ్ర నాయకుల ఆశీస్సుల ప్రచారంతో రాజకీయ వేడి**

ట్రై నెట్ న్యూస్၊ 30,ఆగస్టు 2026




రాజకీయాల్లో గెలుపోటములు సహజం. కానీ ఓడిన తర్వాత కూడా ప్రజల మనసుల్లో గెలవడం చాలా గొప్ప విషయం. అలాంటి అరుదైన నాయకుడిగా దమ్మపేట, అశ్వారావుపేట నియోజకవర్గంలో కలియుగ 'ఇంద్రుడు' గా పిలవబడుతున్న నేత నిలుస్తున్నాడు. ఎన్నికల్లో ఓటమి తర్వాత కుంగిపోకుండా, మరింత మనో నిబ్బరంతో ప్రజల్లోకి వెళ్లి, ప్రజలతోనే మమేకమైపోయి దూసుకుపోతున్న తీరు ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం:

అధికార పార్టీ నేతలు అధికారం ఉందన్న మత్తులో ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ, ప్రతిపక్షంలో ఉన్న ఇంద్రుడు మాత్రం ప్రతి సమస్యపై తక్షణమే స్పందిస్తున్నాడు.

దమ్మపేట మండలంలో రైతుల భూముల సమస్య,
రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలు,
రైతు భరోసా, పెన్షన్లలో జరుగుతున్న జాప్యం
ఇలా ఏ సమస్య వచ్చినా ఇంద్రుడు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాడు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సమస్య పరిష్కారం అయ్యే వరకు అధికారులను వెంటాడుతున్నాడు.

అధికార పార్టీ నేతల కంటే మెరుగైన పనితీరు అనే ప్రచారం:ఇక్కడే అసలు విశేషం ఉంది.

సాధారణంగా అధికార పార్టీ నేతలు చెబితేనే అధికారులు పనులు చేస్తారు. కానీ దమ్మపేటలో సీన్ మొత్తం రివర్స్. అధికార పార్టీకి చెందిన స్థానిక నేతల కంటే మెరుగ్గా, సన్నిహితంగా అధికారులతో సంబంధాలు ఏర్పరచుకుని పనులు చేయించుకోవడంలో ఇంద్రుడు దిట్ట. ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకు, సచివాలయ సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఇంద్రుడు చెబితే కాదనని పరిస్థితి ఉందనే చర్చ జరుగుతోంది. దీంతో ప్రజలు కూడా తమ సమస్యల కోసం అధికార పార్టీ నేతల కంటే ఇంద్రుడి వద్దకే వెళ్లడం ఎక్కువైందని స్థానికులు చెబుతున్నారు.

ఇద్దరు అగ్రనాయకుల ఆశీస్సుల ప్రచారం – వెనుక అసలు కథ ఏంటి?

ఇంద్రుడి ఈ దూకుడు వెనుక ఇద్దరు కీలక నాయకుల ఆశీస్సులు మెండుగా ఉన్నాయనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. వారి ఆశీస్సులతోనే ఇంద్రుడు అధికారులపై పట్టు సాధించగలుగుతున్నాడని, భవిష్యత్తులో ఆయనకు మంచి పదవి కూడా వచ్చే అవకాశం ఉందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచారం నిజమా కాదా అనేది పక్కన పెడితే, ఇది మాత్రం ఇంద్రుడి రాజకీయ బలాన్ని రెట్టింపు చేస్తోంది.

పార్టీ బలోపేతానికి అహర్నిశల కృషి:

ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత చాలా మంది నేతలు డీలా పడిపోతారు. కార్యకర్తలను పట్టించుకోరు. కానీ ఇంద్రుడు మాత్రం ఓటమిని ఒక పాఠంగా తీసుకున్నాడు. ఎక్కడా తగ్గకుండా, ఆత్మస్థైర్యంతో ముందుకు కదులుతున్నాడు. ప్రతి గ్రామంలో కార్యకర్తలను కలుస్తున్నాడు, వారికి భరోసా ఇస్తున్నాడు. ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీని తిరిగి బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాడు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఉండటం గొప్ప కాదు, అధికారం లేనప్పుడు కూడా ప్రజల్లో ఉండటమే నిజమైన నాయకుడి లక్షణం అనే మాటను ఇంద్రుడు నిజం చేస్తున్నాడని దమ్మపేటకు చెందిన ఒక సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించారు.

మొత్తానికి, దమ్మపేట రాజకీయాల్లో ఓడినా రాజులా రాణిస్తున్న ఇంద్రుడి దూకుడు ఇలాగే కొనసాగితే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో ఆయనే కీలక శక్తిగా మారడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఎంతవరకునిజమవుతుందనేది రాబోయే అసెంబ్లీ ఎన్నికల వేడిలో తెలిసిపోతుందనే చర్చ బలంగా నడుస్తుంది.

# ఫుట్పాత్ల జీవనం సాగిస్తున్న వారికి దుస్తుల పంపిణీ



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30 :

హైదరాబాద్ నగరంలోని రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, సంచార జీవనం సాగించే కుటుంబాలకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశాము. ఈ సందర్భంగా దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు అందుకున్న వాళ్లు స్కై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు. వై. సంజీవ కుమార్, ఫౌండర్ & ప్రెసిడెంట్,స్కై ఫౌండేషన్.

# “వ్యసనం ఒక వ్యక్తినే కాదు, మొత్తం కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుంది. డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి అని ప్రధాని మన్ కి బాత్ ద్వారా పిలుపునిచ్చారు.

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30:

గాంధీనగర్ డివిజన్ బూత్ నెం:7 చిక్కడపల్లి వివేక్ నగర్ బస్తీ లో బిజెపి నేతలు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారి 137వ మన్ కి బాత్ ప్రసారాన్ని ఆదివారం ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు పాల్గొని, బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో కలిసి మోడీ గారి ప్రసంగాన్ని విన్నారు. అనంతరం మన్ కి బాత్ విశేషాలు వివరిస్తూ,యువత కోసం ‘డ్రగ్-ఫ్రీ ఇండియా’ క్యాంపెయిన్ దేశవ్యాప్తంగా‘డ్రగ్-ఫ్రీఇండియా’వేగం పుంజుకుంటోందని, వ్యసనం ఒక వ్యక్తినే కాదు, మొత్తం కుటుంబాన్ని,సమాజాన్ని నాశనం చేస్తుంది.డ్రగ్స్ పై అవగాహన కల్పించే వారిని, బాధితులకు సహాయం చేసే వారిని అభినందిస్తున్నాను” అని మోడీ గారు పిలుపునిచ్చారనీ, అందుకు మనమందరం డ్రగ్-ఫ్రీ ఇండియా’ కొరకు శ్రమించాలని అన్నారు. వాటితో



పాటు పలు అంశాలపై ప్రసంగాన్ని సాగించారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు సత్యేంధర్, లావణ్య, మరియు వివేక్ నగర్ బస్తీ స్థానికులు సురేష్ బాబు,రాజు,అరుణమ్మ, సత్యమ్మ,చంద్రకళ,శివ,జ్యోతి,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఏపీడబ్ల్యూజేఎఫ్ పెద్దాపురం నియోజకవర్గ నూతన అధ్యక్షులుగా ఎస్ ఎల్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30 :

కాకినాడజిల్లా,పెద్దాపురం నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం ఆదివారం పెద్దాపురం బ్యాంక్ కాలనీ రోటరీ బ్లడ్ బ్యాంక్ హాల్ ఆవరణలో ఎస్.ఎల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర బాధ్యులు ఎండి అధికార్, ఎస్.కె మున్ని హాజరయ్యారు. పెద్దాపురం నియోజకవర్గ కార్యక్రమాలు జమా ఖర్చులపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్ సంబంధించి పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కు ప్రతి ఒక్కరు కృషి చేస్తానని,అలాగే ప్రతీ ఒక్కరు సంఘం కొరకు కృషి చేసి మన హక్కుల కొరకు పోరాడాలని,ఆయన అన్నారు.శ్రీఈ సభకు హాజరైన సభ్యులందరూ మరొక్కసారి ఎస్ఎల్ రెడ్డి ని అధ్యక్షులుగా, సత్తిరాజు ప్రధాన కార్యదర్శిగా, అలమండ ప్రసాద్ ట్రెజరర్ గా, ఉపాధ్యక్షులుగా రామలక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీగా అశోక్, రాజేంద్ర ప్రసాద్, సభ్యులుగా పి మహేష్, దుర్గాప్రసాద్, ఎం మహేష్ లను ఎన్నుకున్నారు. ఇటీవల సభ్యుని మరణం పట్ల సభ్యులందరూ మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర బాబు, సత్య, పుర్రె త్రినాథ్, కాశీ విశ్వనాథ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయాలి
## కాకర్ల గ్రామంలో కరపత్ర ఆవిష్కరణ.. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు పిలుపు



ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30 :

మార్కాపురం జిల్లాలో సెప్టెంబర్ 6న నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, మాలల (జేఏసీ) ప్రధాన కార్యదర్శి మంచా సాయి పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు దార్ల సురేష్ బాబు, వేమా శంకర్ దార్ల ప్రసాద్, ఉడుముల సాల్మన్, పోలు సూరయ్య, పోలు కరుణాకర్, ఉడుముల సునీల్, ఉడుముల మోజీ, దార్ల అనిల్, దార్ల ప్రత్యూష, దార్ల తేజస్విని, గడ్డం కమల, పోలు మంజుల, పోలు స్వప్న, ఉడుముల ఓబయ్య, మురారి లక్ష్మయ్య,దార్ల చింటు, దార్ల ప్రవల్లిక, పోలు అమూల్య, మురారి దాసు, దార్ల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగ పరిరక్షణ సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# వరి పంటలో కాషాయ ఆకులు.. రైతులు అప్రమత్తంగా ఉండాలి..



ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30

: వరి పంటలో ఆకులు గోధుమ లేదా కాషాయ రంగులోకి మారుతున్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి తెలిపారు. పంటల పరిశీలనలో భాగంగా ముందుగా నాట్లు వేసిన వరి పొలాలను పరిశీలించిన ఆమె.. మురుగునీరు నిల్వ ఉన్న పొలాల్లో ఆకులు గోధుమ లేదా కాషాయ రంగులోకి మారి, ఆకు మధ్య ఈనె మాత్రం ఆకుపచ్చగా ఉండటాన్ని గుర్తించారు. ఇది ప్రధానంగా పొటాష్ లోపం వల్ల సంభవిస్తుందని వివరించారు.పొటాష్ లోపం నివారణకు ముందుగా పొలంలోని మురుగునీటిని పూర్తిగా తొలగించి, ఎకరాకు 20 కిలోల పొటాష్ ఎరువును చల్లి అనంతరం నీరు పెట్టాలని సూచించారు. అలాగే ఒక లీటరు నీటికి 10 గ్రాముల ఎమ్ఓపీ కలిపి, ఎకరాకు 100 లీటర్ల మందు ద్రావణాన్ని ఆకులన్నీ తడిచేలా పిచికారీ చేయాలని తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి ఇదే విధంగా పిచికారీ చేయాలన్నారు.మడిలో నీరు రాదనే ఉద్దేశంతో కొంతమంది రైతులు మురుగునీటిని పొలాల్లోనే నిల్వ ఉంచుతున్నారని, దీనివల్ల తదుపరి దశలో కాండం కుళ్లు తెగులు ఆశించే అవకాశం ఉందని ఏడీఏ హెచ్చరించారు. ఈ తెగులు నివారణకు ఒక లీటరు నీటికి 2 మి.లీ. హెక్సాకోనజోల్ కలిపి, ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు.చేను కాషాయ రంగులోకి మారిందని అనవసరంగా పురుగుమందులు లేదా తెగుళ్ల మందులు పిచికారీ చేయవద్దని రైతులకు స్పష్టం చేశారు. పొటాష్ ఎరువుతో పాటు రైతు సేవా కేంద్రాల్లో లభించే పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియాను ఎకరాకు 500 మిల్లీలీటర్ల చొప్పున వినియోగించుకోవాలని సూచించారు.రైతులు పంటలో కనిపించే లక్షణాలను సరిగ్గా గుర్తించి, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని పి.స్వాతి కోరారు.

# హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30: బన్సీ లాల్ పేట్ డివిజన్‌లో ప్రధాని “మన్ కీ బాత్” 137వ ఎపిసోడ్ సామూహిక శ్రవణం

సికింద్రాబాద్, 30-08-2026:

భారతీయ జనతా పార్టీ బన్సీ లాల్ పేట్ డివిజన్ అధ్యక్షులు రామంచ మహేష్ గారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా 30-08-2026 మధ్యాహ్నం 11 గంటలకు డివిజన్ కార్యాలయంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 137వ “మన్ కీ బాత్” కార్యక్రమాన్ని సామూహికంగా శ్రవణం చేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ నగర్ అధ్యక్షులు గుండా గోని భరత్ గౌడ్, పార్లమెంట్ కన్వినర్ ఎ. రాజశేఖరరెడ్డి, దీజ మోర్చా జిల్లా అధ్యక్షులు్. సురేష్ కుమార్, ఖ. వీ. కృష్ణ, ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్, ఖ. కృష్ణ, శీలం శివలింగం, సత్యనారాయణ గౌడ్, వెంకట్ పతి రాజ్, దీ. పరమేష్, పవన్ పటేల్, కళ్యాణ్, గణేష్, బీంరావ్ తదితర నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.
వక్తలు మాట్లాడుతూ: ఇది 137వ “మన్ కీ బాత్” కార్యక్రమం అని, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా దేశ ప్రధాని నేరుగా ప్రజలతో మాట్లాడే



అపూర్వమైన కార్యక్రమం ఇదని కొనియాడారు.
ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు:
1. యువత & స్టార్టప్‌లు: దేశ యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా వినూత్న ఆలోచనలు, స్టార్టప్‌లతో ముందుకు వస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. చిన్న ఆలోచన అయినా సరైన కృషితో సమాజంలో పెద్ద మార్పు తీసుకురాగలదని పేర్కొన్నారు.
2. మహిళా సాధికారత -ౡవీ ౦వాౡచీఱస్త్రఱ: ౡవీ ౦వాౡచీఱస్త్రఱ పథకం లబ్ధిదారులలో 46% మంది మహిళలు ఉన్నారని తెలిపారు. వీధుల వెంబడి వ్యాపారం చేస్తూ లక్షలాది మంది మహిళలు స్వయం ఉపాధి పొంది మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తున్నారని అభినందించారు.
3. డ్రగ్స్ వ్యతిరేకత: సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, “నశే కీ లత్” ఒక వ్యక్తికి మాత్రమే కాకుండా కుటుంబానికి, సమాజానికి నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రధాని అభినందించారు.
కార్యక్రమం చివరలో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని పిలుపును ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.
ఇట్లు ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్ జిల్లా మీడియా కార్డనేటర్

# రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు నేషనల్ బీసీ దళ్ కృషి
## ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు డీవీవీ సత్యనారాయణ

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30 :

బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు సాధనకు నేషనల్ బీసీ దళ్ కృషిచేస్తుందని నేషనల్ బీసీ దళ్ ఉభయతెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు డీవీవీ సత్యనారాయణ తెలిపారు. గత మూడు రోజులుగా అంబేడ్కర్‌కోనసీమ జిల్లాలో ఆయన పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం జిల్లాలోని బీసీ కులాల నేతలతో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ త్వరలో అంబేద్కర్ కోనసీమ జిల్లా నేషనల్ బీసీ దళ్ కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వం, సమస్యలపై పోరాట పటిమ, కలిగిన బీసీకులాలకు చెందిన యువకులను ఈ కమిటీలో నియమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం విడిపోయాక తెలంగాణాలో



నివసిస్తున్న 26 బీసీ కులాలకు అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బీసీలకు సంబందించి 26 కులాలను ఓసీ జాబితాలో కలపడం వల్ల విద్యాపరంగాను, ఉద్యోగ పరంగానూ,సామాజికపరంగాను అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. దీనిపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే 26 బీసీ కులాలను తిరిగి యధాస్థితికి మార్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ అంశంపై స్పందించి తెలంగాణలో ఉన్న 26 కులాలకు న్యాయం జరిగే విధంగా వారు కూడా సహకరించాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు స్థానిక ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్లా హర్షం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ రాజకీయ నాయకుల లబ్ధి కోసం కాకుండా బీసీ కులాలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రిజర్వేషన్లకు సంబందించి బీసీ కులాలకు ఎటువంటి సమస్యలు తలెత్తినా నేషనల్ బీసీ దళ్ తరపున పోరాటం చేయడానికి తాను సిద్ధం అన్నారు.

# మితిమీరిన వేగం.. ముప్పు తెచ్చే రేసు!
## గోకవరంలో మైనర్ల బైక్ జోరు.. భయాందోళనలో గ్రామస్తులు

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30 :

మితిమీరిన వేగం.. అతి ప్రమాదకరమంటూ హెచ్చరికలు ఉన్నప్పటికీ గోకవరంలో కొందరు మైనర్లు, యువకులు బైకులను అత్యంత వేగంగా నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారులపై జనసంచారం ఎక్కువగా ఉన్న సమయంలోనూ వేగాన్ని నియంత్రించకుండా బైకులతో దూసుకెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే బైకులు నడుపుతున్న కొందరు మైనర్లుట్రాఫిక్ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. జనాల మధ్య నుంచి వాహనాలకు తప్పించుకుంటూ వేగంగా వెళ్లే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గారాబం కంటే.. పిల్లల భద్రత ముఖ్యం**

పిల్లలపై ప్రేమతో తల్లిదండ్రులు వాహనాలు అందుబాటులోఉంచడం,డ్రైవింగ్‌కుఅనుమతించడం చివరకు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. రహదారి భద్రతపై అవగాహన లేని వయసులో బైక్ నడుపుతూ ప్రమాదానికి గురైతే ఒక్కరి ప్రాణమే



కాకుండా మొత్తం కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోతుందని అంటున్నారు. తల్లి కడుపుకోతకు కారణం కాకుండా.. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు సూచిస్తున్నారు.

**పోలీసుల నిఘా అవసరం..**

గోకవరం ప్రధాన రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మైనర్లు బైకులు నడుపుతున్నారో లేదో పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతిరోజూ వాహన తనిఖీలు చేపట్టి, మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేగ నియంత్రణ, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నిబంధనలపై కఠినంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను కొంతమేర నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.“బైక్ వేగం కంటే.. ఇంటికి క్షేమంగా చేరడం ముఖ్యం. సరదా కోసం చేసే చిన్న తప్పు.. జీవితాంతం కుటుంబాన్ని కన్నీటిలో ముంచకూడదు” అని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# ఇంజాపూర్ లో ఘనంగా తీజ్ ఉత్సవాలుఇంజాపూర్ బంజారా సంక్షేమ అసోసియేషన్ పిలుపుమేరకు తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు.

ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30 :

ఇంజాపూర్ బంజారా సంక్షేమ అసోసియేషన్ ఇచ్చిన ప్రత్యేక పిలుపు మేరకు కాలనీలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఇంజాపూర్ కాలనీవాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు తుల్జా భవాని నగర్ మాజీ వార్డు సభ్యులు కొర్ర రమేష్, ప్రముఖ నాయకులు రామలింగం,కొర్ర శంకర్, ఆనంద్, ప్రవీణ్, మోహన్,ఇతర వార్డు సభ్యులు పలువురు కాలనీ పెద్దలు అతిథులుగా పాల్గొన్నారు.
సంస్కృతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం
ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ. బంజారా సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఈ పవిత్రమైన తీజ్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ పాడిపంటలు సమృద్ధిగా



పండాలని అన్నదమ్ములు సుఖసంతోషాలతో ఉండాలని ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ తీజ్ అని కొనియాడారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు అత్యంత విశిష్టమైనవని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ దుస్తులు ధరించిన యువతుల నృత్యాలు, తీజ్ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వాహకులు, కాలనీ పెద్దలు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో ఇంజాపూర్ బంజారా సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక




## శ్రీనివాస్ కు లలిత సంగీత కౌముది' బిరుదు ప్రధానం





**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30 :** సంగీత మాధురి లలిత సంగీత సేవా సంస్థ, సుదర్శన భారతి ట్రస్ట్‌సంయుక్తఆధ్వర్యంలోచివలురిరాజ్యలక్ష్మి, నరసింహాచార్యుల దివ్యాశీస్సులతో, శ్రీనివాస్ కు 'లలిత సంగీత కౌముది' బిరుదుప్రధానోత్సవం కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా వెంకట దీక్షితులు కళా వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లలిత గీతాలు మనసుకు ప్రశాంతతను చేకూరుస్తాయని తెలిపారు. శ్రీనివాస్ కు 'లలిత సంగీత కౌముది బిరుదును ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. సభకు గాయనీ గాయకులు ఆలపించిన లలిత సంగీత విభావరి అలరించాయి. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా కో–ఆర్డినేటర్‌బింగి నరేందర్ గౌడ్, కిన్నెర వెల్ఫేర్ సొసైటీ కిన్నెర నాగ చంద్రికాదేవి, అపూర్వ ఎంటర్‌టైనర్స్ అధినేత బి.ఎం.కె.నాయుడు , రామ్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామలాస్ ఈ ఛానల్ ఆధ్వర్యంలో శ్రావణమాస వేడుకలు





**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30 :** ప్రముఖ సంస్థ "శ్యామలాస్ ఈ ఛానల్" వ్యవస్థాపకులు లయన్ డా. బి. శివరామ్, ఎడ్యుకేషనిస్ట్, క్లాసికల్ సింగర్, వీణా ప్లేయర్ బి. శ్యామల ఆధ్వర్యంలో శ్రావణమాస వేడుకలు చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని కళా మారుతి కళావేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. రుక్మిణి, సి. హెచ్. సతీష్ కుమార్, కె. సౌజన్య ఉదయ్, పి. సావిత్రి, ఎం. శ్రీనివాస్ , జె. జయప్రద, ఆర్. రేవతి, కె. హరిప్రియ, సుచరిత, అక్షిత, దివ్య, కౌసల్య, లత, సుజాత, రాణి, మాధురి, స్వప్న, స్వేత, ఎ. మాధురి, కె. దివ్య, నివేశ, సారిష, శ్రీనిధి, లక్ష్మి శ్రీకారి, ఎల్. సాన్విక, కె. తనీష శిష్య బృందాలు ప్రదర్శించిన పలు నృత్య, సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

## అలరించిన సినీ సంగీత విభావరి





**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30 :** "శ్రవణ రాగ సుధ శ్రవణానందం" ఆధ్వర్యంలో 21వ సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంత్ రావు వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహితీ వేదిక ఉమెన్స్ చైర్ పర్సన్ అంజని కుమారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు కార్యనిర్వాహకులు కె. నాగ శిరీష నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## జాతీయ పురస్కారాల" ప్రధానం





**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30 :** బివిన్ డివిస్ ఆర్ కెవిల్ కళా సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కళాకారులకు, సామాజిక సేవకులకు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సంగీత నాట్య వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నటుడు మాణిక్యం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమర గాయకుడు ఘంటసాల, ప్రముఖ గాయకుడు ఏసుదాసు స్ఫూర్తిని తీసుకొని ఈ పురస్కారాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కళాకారులతో పాటు వివిధ రంగాలలో సేవలందించిన వారికి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు డా. నగేష్ కురువ పాల్గొన్నారు.









## జమున నటన జీవితం ఆదర్శవంతం

## తెలుగు అకాడమీ చైర్మెన్ ప్రొఫెసర్ కూరపాటి










**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 30:** జమున నటన లో నవ రస భావాలు పలికించే ఆకర్షణ క్రమ శిక్షణ కల జీవితం ఆదర్శవంతం అని తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఇంటర్నేషనల్ నిర్వహణలో ప్రఖ్యాత సినీ నటి జమునా రమణా రావు జయంతి వేడుకలు నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న జమున కుమార్తె స్రవంతి వంశీ జమునా రమణా రావు మహా నంది అవార్డులు వివిధ రంగాలకు చెందిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖులు తో పాటు విదేశీ ఆంధ్రులు కు బహుకరించి మాట్లాడారు నాకు తల్లి జమున కానీ కోట్లాది ప్రజలకు అభిమాన నటి అన్నది చిన్న నాడు తెలియలేదు అని చెప్పారు కళా కారులకు మరణం లేదని అమ్మ నటించిన సినిమాలు నేటికీ వేల మంది వివిధ మాధ్యమాల్లో చూస్తూ ఉంటారనీ అలా ఆమె శాశ్వతం గా నిలిచి ఉంటారని అన్నారు ఆమె కు నటి భానుమతి అంటే బాగా ఇష్టం అని తెలిపారు రామరాజు అమ్మకి దత్త పుత్రుడు అని చెప్పారు ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ జమున నాడు తెలుగు సినీ పరిశ్రమ లో గ్లామర్ తార అని చెప్పారు సంస్థ అధినేత నిర్వహణలో తెలుగు అకాడమీ చైర్మెన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, జానీ భాషా , జానకీ రామ చౌదరి దంపతులు విదేశ ఆంధ్రులు వెంకట్ నాగం దంపతులు కె సంతోష్ కుమార్ దంపతులు కూడా వున్నారు వేదిక పై ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె వి కృష్ణ కుమారి , వ్యాఖ్యాత సుధా మయి గాయని గీతాంజలి సుంకర పల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు

## పార్థవి రెడ్డి కూచిపూడి రంగప్రవేశం





**హైదారాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30:** ప్రముఖ నాట్య గురువులు వెంకట గంగాధర్, లక్ష్మి వెంపడప్ప శిష్యురాలుకూచిపూడి కళాకారిణి పార్థవి రెడ్డి కూచిపూడి రంగప్రవేశం నిశ్రింకాల డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.శ్రీదేవి నృత్యాలయ వ్యవస్థాపకురాలు శీలా ఉన్నికృష్ణన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పి. క్రాంతి, పి. మహేశ్వర రెడ్డి దంపతుల కుమార్తె పార్థవి రెడ్డి, దూరదర్శన్ 'బి–గ్రేడ్' ఆర్టిస్ట్ గా గత పదేళ్లుగా వెంకట గంగాధర్, లక్ష్మి వెంపడప్పల వద్ద ప్రతిష్టాత్మకమైన నిశ్రింకాల డ్యాన్స్ అకాడమీలో కూచిపూడి నృత్యంలో కఠిన శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శోభా కొరంబిల్, డాక్టర్ వేదాంతం సత్య నరసింహ శాస్త్రి పాల్గొని అభినందించారు. సభకు ముందు పార్థవి రెడ్డి, విఘ్నరాజ భజే, శివస్తుతి, బాల గోపాల తరంగం, దశావతారం తదితర అంశాలపై ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ఆకట్టుకున్న స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం









**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30** శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో "స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం" చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ లో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు బెరి రామచంద్ర యాదవ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సాంప్రదాయ సంగీత, నృత్య కళలను ప్రోత్సహించి కళాకారులలో నూతన ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు . కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాతీయ యాదవ హక్కుల పోట సమితి కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్, పోచబోయిన సురేష్ యాదవ్, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ వీర భోగ వసంత రాయలు, మారమోని శ్రీశైలం యాదవ్ అభిరామ్ , సంస్థ అధ్యక్షుడు బి. నాగేంద్ర యాదవ్, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్: బి. దివ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో డా. ఆరుద్ర జయంతి వేడుకలు







**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 30 :** అభ్యుదయ కవి, పరిశోధకుడు, సమగ్రంధ్ర సాహిత్య చరిత్ర రచయిత డా. ఆరుద్ర 101వ జయంతిని పురస్కరించుకుని కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'కొండగాలి తిరిగింది' పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సాహితీవేత్త డా. వోలే? పార్వతీశం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుద్ర బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సాహిత్య చరిత్రకారుడిగా తెలుగు జాతి గర్వించదగ్గ మహా రచయిత అని కొనియాడారు.కార్యక్రమంలోసినీ విజ్ఞాన విశారద ఎస్.వి.రామారావు, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి: మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖగాయనీ,గాయకులుటీ.బాలకామేశ్వరరావు ,ఎన్.అఖిలఆలోచించినసినీగీతాలు అలరించాయి. వ్యాఖ్యాతగా ఎమ్.మనోహర్ వ్యవహరించారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136